

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 8 • పేజీలు : 12 • సోమవారం 7 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

## సిఎం ఢిల్లీ పర్యటన

- ప్రధానితో భేటీ కానున్న చంద్రబాబు
- ఢిల్లీలో రెండు రోజులపాటు చంద్రబాబు పర్యటన
- రైల్వే జోన్,సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం,వరద నిధులపై చర్చించే అవకాశం..
- పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అయ్యే అవకాశం



**అమరావతి, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో రెండు రోజులపాటు

మిగతా 7లో



# గాజాపై మరోసారి దాడులు..

### గాజా మసీదుపై ఇజ్రాయెల్ బాంబులు..

- ఇజ్రాయెల్ బాంబు దాడుల్లో 24 మంది హతం
- అర్ధరాత్రి దాటాకా 2 గంటల ప్రాంతంలో ఎయిర్ స్ట్రైక్స్
- ఈ దాడిలో దాదాపు ధ్వంసమైన మసీదు
- గాజాలో వరుస దాడులతో ఆశ్రయం కోల్పోయి రోడ్డున పడిన పౌరులు
- ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 180 మిస్సైల్స్ వర్షం
- ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధపూరిత వాతావరణం
- ఉత్తర గాజా, దక్షిణ బెరూత్‌పై పట్టు పెంచుకునే ఇజ్రాయెల్ ప్రయత్నం
- ఇజ్రాయెల్ మరోసారి గాజాపై వైమానిక దాడులు
- మరోవైపు మధ్యధరా సముద్రంపై ఇజ్రాయెల్ రెండు డ్రోన్లు కూల్చేవేత

**ఇజ్రాయెల్,అక్టోబరు 6 :** ఇజ్రాయెల్ మరోసారి గాజాపై వైమానిక దాడులకు పాల్పడింది. గాజాలోని ఒక పెద్ద మసీదుపై ఆదివారం అర్ధరాత్రి దాటాకా 2 గంటల ప్రాంతంలో ఎయిర్ స్ట్రైక్స్ జరిపింది. ఈ దాడిలో మసీదు దాదాపు ధ్వంసమైంది. 24 మంది చనిపోయారు. హమాస్ ఈ మసీదు నుండే కమాండ్ కంట్రోల్ సెంటర్ నడిపిస్తూ మిలిటెంట్ కార్యకలాపాలకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. అయితే, అల్-జజీరా కథనం ప్రకారం.. గాజాలో వరుస దాడులతో ఆశ్రయం కోల్పోయి రోడ్డున పడిన పౌరులే ఈ మసీదులో

మిగతా 7లో

## 5వ రోజు



శ్రీ మహాచండీ దేవిగా అమ్మవారు



7లో

## దోషులకు ఉరిశిక్ష విధించాలి

సిఎం మమత బెనర్జీ

## వడ్డీరేట్లు యథాతథం



**ఢిల్లీ,అక్టోబరు 6 :** రెపోరేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా6.5శాతం వద్ద కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల విషయాలను పరిగణనలోకి తీసుకొని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో బెంచ్ మార్క్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం లేదని భావిస్తున్నారు. డిసెంబరులో రేట్ల

మిగతా 7లో

## నరేంద్ర మోదీపై ఖర్గే విమర్శలు



**ఢిల్లీ,అక్టోబరు 6 :** ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని ఎప్పుడూ పాత ప్రసంగాలే చేస్తున్నారని.. మళ్లీ మళ్లీ వాటినే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేంన్నారు. మేకిన్ ఇండియా విఫలమైందన్న ఖర్గే.. ప్రజలపై గృహ రుణాల భారం, ధరల పెరుగుదల, తయారీ

మిగతా 7లో

## భారత్ చేరుకున్న మహ్మద్ ముయిజ్జు..



**ఢిల్లీ,అక్టోబరు 6 :** మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జు భారత్కు వచ్చారు. తన సతీమణి సాజిదా మహ్మద్తో కలిసి ఆయన న్యూఢిల్లీ విమానాశ్రయం చేరుకున్నారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ముయిజ్జు దేశంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రేపు ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, జైశంకర్ తదితరులతో భేటీ అవుతారు. తాజ్మహల్ సందర్శన అనంతరం

మిగతా 7లో

## మాకు ఉద్యోగ భద్రత కల్పించండి..

- పవన్‌ను కలిసిన ఏపీఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగులు



**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ నీటిసరఫరా విభాగంలో పనిచేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ

మిగతా 7లో

## మద్యం షాపుల ఎంపిక..



7లో

- మద్యం షాపుల లాటరీ ప్రక్రియలో అధీకృత వ్యక్తులకు అనుమతి..
- రాష్ట్ర ఎక్సైజ్, ప్రోహిబిషన్ శాఖ సంచాలకులు నిషాంత్‌కుమార్

## ఎపికి హెచ్చరిక ప్రకటించిన బంగాళాఖాతం

- కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- వెల్లడించిన అమరావతి వాతావరణ కేంద్రం



**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** అక్టోబర్ మాసం వచ్చిందంటే వర్షాలు తగ్గుముఖం పట్టాలి. అయితే ప్రస్తుతం తెలు గు రాష్ట్రాలలో ఆ పరిస్థితులు కొనసాగడం లేదు. విపరీతమైన ఎండ ఉక్కపోతతో పాటు వర్షాలు కూడా కురుస్తున్నాయి. కోస్తా ఆంధ్రకు

మిగతా 7లో



## మధ్యప్రదేశ్‌లో డ్రగ్స్ కలకలం..

- 1800 కోట్ల మాదకద్రవ్యాల స్వాధీనం..!
- భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తాం..

**ఢిల్లీ,అక్టోబరు 6 :** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత కలకలం సృష్టించింది. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఓ

మిగతా 7లో

## మూసీ బాధితులను ఆదుకుంటాం

- వందేళ్ల అనుభవం ఒకవైపు..వందేళ్ల దుర్మార్గం మరోవైపు..
- మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం..
- మూసీ ప్రాంత పేదల జీవితాలు బాగుపడొద్దా..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి

మిగతా 7లో

## బాలిక ఘటనపై రాజకీయం మానుకోవాలి



- ఆరేళ్ల చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు
- చిన్నారి హత్యకు గురికావడం బాధాకరమైన విషయం
- బాధిత కుటుంబానికి మేమందరం అండగా ఉంటాం
- చిన్నారిపై అత్యాచారం జరగలేదు : హోంమంత్రి అనిత

**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** పుంగనూరులో ఆరేళ్ల చిన్నారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. అస్ఫియా హత్య కేసును ఛేదించినట్లు హోంమంత్రి అనిత స్వయంగా ప్రకటించారు. అస్ఫియా ఆచూకీ కోసం 12 ప్రత్యేక పోలీసు బృందాలు గాలించినట్లు

మిగతా 7లో



## పెరిగిన టమాటా ధరలు

- సెంచరీ కొట్టిన టమాటా ధర
- కిలో టమాటా రూ.70 నుంచి రూ.80
- ఇక రిటైల్ ధర అయితే రూ.100
- కొత్త పంట చేతికి వచ్చే వరకు ఇవే ధరలు ఉంటాయని అంచనా

**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** టమాటా ధరలు భారీగా పెరుగుతోన్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20

మిగతా 7లో

## పరిహారం అందని బాధితులకు శుభవార్త..



- 98 శాతం వరద బాధితుల ఖాతాల్లో పరిహారం జమ
- నేడు నగదు జమ చేయనున్నట్లు తెలిపిన ఎపి ప్రభుత్వం
- కొన్ని సాంకేతిక కారణాలతో అందని వరద సాయం..
- పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ
- రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు ఎపి ప్రభుత్వం వెల్లడి

**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# నాదయోగం

మానవాళికి మానసిక,శారీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తిమంతమైన యోగ మార్గం నాదోపాసన,యోగాభ్యాసం.అవి సామాజిక సామరస్యానికి కూడా గొప్ప ఉపకరణగా నిలుస్తాయి.అవి రెండూ వేరు కాదు, ఒక్కటే.ఎన్నో ఉద్వేగాలు, విద్వేషాలవిష ప్రభావాలనుమనం చూస్తూనే ఉన్నాం.సంయమనం కోల్పోయి, మానవత్వాన్ని వీడి,దానవ ప్రవృత్తితో జరుగుతున్న దమనకాండలు లోకాన్ని కుదిపేస్తున్నాయి.ఆస్తులు ధ్వంసమవుతున్నాయి.కట్టెదుటే పేగుబంధాలు తెగిపోతున్నాయి.రకరకాల ప్రభావాలు,ప్రవృత్తితో సాటిమనిషిని తోటిమనిషే చంపుకుంటున్నాడు.రణరంగం కాని చోటు భూమిపై ఎక్కడా కనిపించడం లేదు.ఈ దానవ క్రీడలో కొందరిది స్వార్థం, కొందరిది ఆవేశం,కొందరిది అహంకారం,కొందరిది అవసరం,కొందరిది అజ్ఞానం.రోజురోజుకూ వేడెక్కిపోతున్న మానవ మనఃతాపాన్ని తగ్గించడంలో సంగీతం,యోగ ఎంతగానో ఉప'యోగ'పడతాయి. అందుకే ప్రపంచయోగా దినోత్సవం,సంగీత ఉత్సవం కూడా జరుపుకుంటోంది.ఐక్యరాజ్యసమితి మన ప్రధాని నరేంద్రమోదీ చేసిన సూచనలను ఎంతో గౌరవంగా స్వీకరించింది కూడా.మన భరతభూమి వేదభూమి,యోగభూమి. యోగసాధన ఒకప్పుడుమన విద్యావిధానంలో ప్రధానమైన భాగంగా ఉండేది. విద్యార్థికులే కాక,సామాన్యులు కూడావివిధ మార్గాల్లో యోగసాధన చేసేవారు, భక్తి మార్గంలో నడిచేవారు.యోగాసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం,ధ్యానంనిత్య సాధనగా ఉండేవి.మేలుకున్నప్పటి నుంచినిద్రించే వరకూ 'పాట'మన జీవనంలో భాగంగా ఉండేది.మేలుకొలుపు పాటలు,జోలపాటలు, జానపదాలు,భజనలు,కోలన్నలు, యక్షగానాలు, వీధిభాగోతాలు, చిందులు, తప్పెట్లు,తాళాలుపల్లెల్లో ఒకప్పుడు మార్మోగేవి."తల్లడిల్లే వేళ – తల్లిపాడే జోల –పాల కన్నా తీపి పాపాయికి.."అని మన వేటూరి అన్నట్లు,మేలుకుంటే పాట, ఏలుకుంటే పాట అన్నట్లుగా ఉండేది.యోగ – సంగీతంసహజ సజలపా తాలుగామన జీవనంలో ప్రవేశించి ప్రవహించి ప్రయాణించాయి.పుస్తకాన్ని మంచి స్నేహితుడితో ఎలా పోల్చేవారో,సంగీతం కూడా మనకు మంచి స్నేహి తురాలు. మన భావోద్వేగాలన్నింటిలోదానికి భాగస్వామ్యం ఉంటుంది.సంగీతం మనల్ని సేద తీరుస్తుంది,బాధలను మరిపింపజేస్తుంది.మనసు పడే ఒత్తిళ్లను తగ్గించి కర్తవ్యోముఖులను చేస్తుంది,అద్భుతమైన ఆరోగ్యాన్నిస్తుంది. సంగీతం ద్వారా వ్యాధులు నయమవుతాయని చెబుతారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గానం విని,కోమాలో ఉన్న ఎంజిఆర్ పైకి లేచి,ఆరోగ్యంతో జీవించారని మంగళంపల్లి స్వయంగా చెప్పగా మనం అనేకసార్లు విన్నాం.సంగీతం ద్వారా రాళ్లు కరిగాయని, వర్షం కురిసిందని చదువుకున్నాం. రాళ్లంటే కేవలం రాళ్లు కాదు,రాళ్ల వంటి మనసులు కరిగి మనిషిగా మారడంగానూ అన్వయించుకోవచ్చు.యోగ సాధన ద్వారా అచంచలమైన ఏకాగ్రత,తద్వారా అమోఘమైన జ్ఞాపకశక్తి, అమూల్యమైన జ్ఞానం కలుగుతాయని పూర్వపురుషుల జీవితాలు చెబుతూనే ఉన్నాయి. వేదజ్ఞానం అలా సంపాయించుకున్నదే.సకల విద్యాసముపార్జనఅలా జరిగిందే.'అవధానవిద్య' అక్కడ నుంచి పుట్టిందే.గురువు విద్యను బోధిస్తూ ఉంటే ఏకాగ్రతగా వినడం,విన్న దానిని మనసులో ధరించుకోవడం, ధరించుకున్న దానినివల్లె వేసుకోవడం,మళ్ళీ తిరిగి అప్పజెప్పడం...అదే! ఒకప్పటి మన విద్యాభ్యాసం. రాసుకోవడం,చూసుకోవడం,చదువుకోవడం అనే ప్రసక్తే లేదు. మనసులోనే అన్నింటినీనిక్షిప్తం చేసుకోవడమేఅప్పటి మార్గం.అదే మానసిక యోగ సాధనం.అటువంటి అభ్యాసం వల్లమనిషి మెదడు చాలా చురుకుగా ఉండేది,పాదరసంలా పనిచేసేది.ముందుయుగం దూతలు,పావన నవజీవన బృందావన నిర్మాతలైన యువకులు పుట్టుకొచ్చేవారు.మరిప్పుడో! "కొంతమంది కుర్రవాళ్లుపుట్టుకతో వృద్ధులు" అన్న శ్రీశ్రీ కవితా పంక్తులు గుర్తుకుతెస్తున్నారు.జీవనశైలిని మార్చుకోండి –ఆరోగ్యం బాగుపడుతుందని వైద్యులు నేడు ఘోషిస్తున్నారు. నేటికాలంలో వచ్చేచాలా వ్యాధులకు అనారోగ్యమైన జీవనవిధానమే ముఖ్య కారణమని మనం తరచూ వింటున్నాం.మన జీవనంలో యోగ,సంగీతాలను తప్పనిసరి భాగస్వామ్యులుగా చేర్చుకుంటే జీవితసర్వస్వం ఆరోగ్యంగా మారిపోతుందని గుర్తెరిగితే సరిపోతుంది.మంచి ఆలోచనలు కలిగినప్పుడు మంచి రసాయనాలు,ఎంజైమ్స్ ఊరుతాయనిమానసిక శాస్త్రవేత్తలు ,వైద్యశాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు.సంగీతానికి భాష లేదు,అది విశ్వజనీనం. నాదయోగమే సంగీతం. మానసిక,భౌతిక సాధనే యోగాభ్యాసం.సంగీతాన్ని దైవభాషగా చెబుతారు.సంగీతంతో భాషిస్తే దైవం మనిషికి దగ్గరావుతారని అంటారు.అందుకే మన వాగ్గేయకారులంతా సంగీత,సాహిత్యాలనుసంయోగం చేశారు.సమలంకృతంగా,సమభూషితంగా వాక్కు,సంగీతాలను సమన్వయం చేసుకున్నారు.'ఓం'కార సాధన యోగాభ్యాసంలో భాగమే.సంగీతాన్ని అభ్యసించేవారు కూడా తమ సాధనను 'ఓంకారం'తో శ్రీకారం చుడతారు. ఆరోగ్యకర జీవన విధానానికి ఉఛ్వాస,నిశ్వాసల వంటిసంగీతం – యోగ సాధనల అభ్యాసాన్ని పెంచుకుంటూ వెళ్ళడమే పరమపథ సోపానం.ఈ రెండు విద్యలకు సంబంధించిన శిక్షణా కేంద్రాలను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.గురువుల కొరత చాలా ఉంది.ఈ మార్గాలను ప్రధాన వృత్తులుగా ఎంచుకునేవారి సంఖ్య పెరగాలి. రాశి,వాసి పెరగాలంటే ప్రోత్సాహం పెంగాలి.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరగాలి.ఈ వృత్తిలో స్వయంసమృద్ధిగా జీవించే ఆర్థికపటుత్వం పెరగాలి. ప్రభుత్వాలతో పాటుకార్పొరేట్ సంస్థలు, సంపన్నులుఈ బాధ్యతను తలకెత్తుకోవాలి.భారత ప్రభుత్వం తాజాగా చేపట్టిన 'నవీన విద్యావిధానం'లోయోగ,సంగీతవిద్యలకుసముచిత స్థానం దక్కుతుందని ఆశిద్దాం.

## అక్టోబర్ 7..భగత్ సింగ్,సుఖదేవ్,రాజగురులకు

# ఉరిశిక్ష ఖరారైన దినం



భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ (లాలా లజపత్ రాయ్) కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకు అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు.తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు.సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హుస్సేనివాలా వద్ద నేషనల్ మెమోరియల్ ఉంది. లాహోర్ జైలులో ఉరిశిక్ష తరువాత, శివరామ్ రాజ్‌గురు, భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్ మృతదేహాలను రహస్యంగా అక్కడికి తీసుకు వచ్చారు. వాటిని అధికారులు అక్కడే దహనం చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 23 న, అమరవీరుల దినోత్సవం నాడు ముగ్గురు విప్లవ కారులను జ్ఞాపకం చేసుకుంటారు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# చేబ్రోలులోని చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం





చేబ్రోలులోని చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని గుంటూరు జిల్లాకు చెందిన ఒక గ్రామము . ఇది తెనాలి రెవెన్యూ డివిజన్‌లోని చేబ్రోలు మండలానికి మండల ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుంది , ఇది ఒకప్పుడు బౌద్ధ క్షేత్రం మరియు కాకతీయ రాజవంశం యొక్క ప్రాదేశిక రాజధాని . పురావస్తు త్రవ్వకాల్లో శాతవాహనులు మరియు ఇక్ష్వాకుల కాలం నాటి బౌద్ధ కళాఖండాలు వెల్లడయ్యాయి . ఈ కాలంలో, దీనిని తంబ్రపురి అనే పేరుతో కూడా పిలుస్తారు . చేబ్రోలు యొక్క ప్రారంభ పేర్లు 'తామ్రపు' మరియు 'తమ్రబా'. సంస్కృతంలో తామ్ర రాగికి సంబంధించినది. ఈ ప్యాలెస్ పురాతన కాలం నుండి రాగి మరియు రాగి సంబంధిత వ్యాసాలకు ప్రసిద్ధి చెందింది. రాగి మిశ్రమం పాత్రలను తెలుగులో 'చెంబు' అని పిలుస్తారు, ఇది చేబ్రోలు అనే ఆధునిక పేరు వెనుక కారణం.ఇక్కడ ఉన్న శ్రీ చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం, చోళ, చాళుక్య, పల్లవ మరియు కాకతీయ రాజవంశాల కాలం నాటి పురాతన దేవాలయాల సమూహంతో పాటు దిగువ కృష్ణా పరీవాహక ప్రాంతంలోని సారవంతమైన ప్రకృతి దృశ్యంలో దేవాలయాలు మరియు పురాతన నిర్మాణాల ఆకర్షణీయమైన సర్క్యూట్‌గా ఉందని చాలా మందికి తెలియదు.దాదాపు 200 సంవత్సరాల క్రితం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నిర్మించిన చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఇటీవలి రికార్డులు పేర్కొంటున్నాయి. అయితే ఈ దేవాలయం ఇప్పటికే ఉన్న ఆలయంపై పునర్నిర్మించబడి ఉంటుందని ఇక్కడి చరిత్ర ధృవీకరిస్తుంది. బ్రహ్మదేవునికి అంకితం చేయబడిన కొన్ని దేవాలయాలలో ఇది ఒకటి, అయినప్పటికీ ఇక్కడ శివునితో పాటు పూజలు అందిస్తారు.ఇది పల్లవ, చాళుక్యులు మరియు కాకతీయ సామ్రాజ్యాలకు ప్రాంతీయ కోట. కాకతీయుల పాలనలో ఇది ప్రసిద్ధి చెందింది, ముఖ్యంగా గణపతిదేవుని కాలంలో దీనిని పాలించిన జయప పాలనలో ఇది ప్రసిద్ధి చెందింది. జయప సోదరీమణులు సుప్రసిద్ధ కాకతీయ చక్రవర్తి గణపతిదేవతో వివాహం చేసుకున్నారు. జయప భారతీయ నృత్యం, నృత్యరత్నావళిపై ప్రసిద్ధ రచనను కూడా రాశారు.

సేనాధిపత్యం రమేష్

# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి



ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికంలో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షు రాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి. యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న మహబూబ్ నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజ బహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు" అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాషతో కూడా పరిచయమున్నది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయ వంతం అయ్యేందుకు దోహద పడేది.1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920–40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950–70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980–1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు.యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణ మాండలిక నుడి కారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూల ధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు.యశోదారెడ్డి కథారచయిత్రి గానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్దులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ' ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలుగా వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.

# సంతృప్తితోనే మానసిక ఆరోగ్యం

నేటి యువత మానసిక ఒత్తిడికి గురౌతుంది ఉరుకుల పరుగుల జీవితంలో యువత ఒత్తిడి వలయంలో చిక్కుకు పోయినిరాశా నిస్పృహల్లో జీవిస్తున్నారు సకాలంలో ఆహారం తీసుకోక పౌష్టికాహార లేమికంటి నిండా నిద్ర లేకుండా వ్యాయామం చేయకుండా తెలియని గమ్యం వైపుపరుగెత్తుతున్నారుఇరవై లోనే అరవై ఏళ్ల వయసు వాడిలాఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఉద్యోగాలు చిన్నవైనఅధిక ఆదాయాన్నిఆశిస్తున్నారు పనిలో ఏకాగ్రత లేదుచేసే పనిలో సంతృప్తి లేదునెమ్మదిగా ఆలోచించండిపనియే దైవంగా భావించి ప్రగతి కోసం పట్టుదలనుపెట్టుబడిగా పెట్టండిబంధాలకు అనుబంధాలకు బంధుత్వాలకు విలువ ఇవ్వండిజీవితంలో డబ్బుతోకొనలేనివి కొన్ని ఉన్నాయికాలం సంతోషంప్రేమ నమ్మకం ఆరోగ్యంవీటిని కొల్పేతే పొందలేంఅదృష్టం కోసం ఎదిరిచూడాలి కాని అవ కాశాన్ని సృష్టించుకోవాలి అవకాశం జీవితాన్ని అదృష్టంగా మారుస్తుందిమీ పిల్లలను బంధువులఇండ్లను సందర్శించని వ్వండి బంధువులు భందుత్వాలమానవీయ విలువలు నేర్పిం చండి చిమ్మచీకటిలో చిన్న దీపంవెలుగునిస్తుందిబాధలో ఉన్నప్పుడు మనసుకు నచ్చినవారిచ్చే ఓదార్పు కొండంత ధైర్యాన్ని ఇస్తుంది చేసే పని చిన్నదా పెద్దదా అని ఆలోచించకుండదానిపై దృష్టి పెట్టండిదాన్ని ప్రేమించండిసంతృప్తి సంతోషం మానసిక ఆరోగ్యానికి దివ్య ఔషధం.

నేదునూరి కనకయ్య

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితునికి ఆదుకున్న రోటరీ



**పొన్నూరు అక్టోబర్ 06 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని డొప్పలపూడి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన అగ్రి ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి రోటరీ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యులు సహాయాన్ని అందజే సి ఆదుకున్నారు.

రోటరీ క్లబ్ సభ్యులు అగ్ని ప్రమాద బాధితులకు సామాన్లు(వంటపాత్రలు), సరుకులు(బియ్యం,నూనె,ఉల్లిపాయలు,సబ్బులు),రూ4000బట్టలు(దుప్పట్లు, దిండ్లు,కండువాలు, వేసుకునే బట్టలు) సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు బొడపట్టి రామారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందు ఉంటుంది అన్నారు . విద్య వైద్యం మౌలిక సదుపాయ కల్పనలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయాన్ని అందించడంలో రోటరీ సేవలు అమోఘం అన్నారు . ఈ కార్యక్రమంలో రోటరీ సర్వీసు సొసైటీ అధ్యక్షుడు బోడపాటి రామారావు, ఉపాధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి మేగనాథ్ , సభ్యులు నన్నపనేని బాలకృష్ణ, గడ్డిపాటి శివరామకృష్ణ, జి ఎం ఎస్ గుప్త వెళ్లి సహాయం అందించారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు ఎస్సై ఖాదర్ బాషా



**అద్దంకి అక్టోబరు 6(ఆంధ్ర పత్రిక)** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాదర్ భాష తెలిపారు ఆదివారం పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా అద్దంకి శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు బహిరంగ మద్యం సేవిస్తున్నారని వారికి కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నామని అన్నారు ఎవరైనా అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## డివైడర్ ఢీకొని ఇద్దరు మృతి....





**హిందూపురం, అక్టోబర్ 6 ( ఆంధ్రపత్రిక):** లేపాక్షి మండలం చోళసముద్రం సమీపంలోని జాతీయ రహదారిలో డివైడర్ ను ఢీకొన్న కారు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందగా మరో 5 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ బాధితులను 108 వాహనాల్లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం లేపాక్షి,బిసలమానేపల్లి గ్రామాలకు చెందిన ఈశ్వరి బ్రహ్మకుమారి( ఓం శాంతి వారు) వారు ఓ వృద్ధుడుతో పాటు 6 మంది మహిళలు మడకశిరలో జరిగిన ఈశ్వరి బ్రహ్మకుమారి కార్యక్రమానికి వెళ్లారు. అక్కడ కార్యక్రమం ముగించుకొని ఓ కారులో 6 మంది మహిళలు ఓ వృద్ధుడు లేపాక్షికి వస్తున్నారు. చోళసముద్రం జాతీయ రహదారికి వచ్చేసరికి కారు అదుపు తప్పి రహదారి మధ్యనున్న డివైడర్ ను ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడ్డ బిసలమానేపల్లికి చెందిన సరస్వతమ్మ (56), లేపాక్షి కి చెందిన నారాయణమ్మ(48) తీవ్ర రక్త గాయాలకు గురై మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఐదు మందిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ప్రమాదంలో డ్రైవర్ క్షేమంగా బయటపడ్డాడు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను బెంగళూరుకు తరలించారు. లేపాక్షి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అష్ట ఐశ్వర్యాలతో తులతూగేటట్లు ఉండేలా అలంకారం





**దేవనకొండ, అక్టోబరు(ఆంధ్ర పత్రిక)** దేవనకొండ మండల కేంద్రంలో రామస్వామి దేవాలయం నందువిజయదశమి పండుగ ను పురష్కరించుకొనినాల్గవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని ఆర్య వైశ్య స్త్రీలు కలిసి విశేష అలంకరణ తో నగలతో అమ్మవారిని గజ మహాలక్ష్మి గా తీర్చి దిద్ది అమ్మ వారు ప్రతి ఇంట మహాలక్ష్మి గా స్థిరంగా ఉంటూ ఆకుటుంబాన్ని ఏళ్ళ వేళలో అష్ట ఐశ్వర్యాల తో తులతూగేటట్లు ఉండేలా అలాకారాంను తీర్చి దిద్దారు. ఈ పూజ అలంకారణకు నైవేద్యం ప్రసాదాలను ఇల్లూరు సుభాష్ కుటుంబం,ఆరవెటి సుబ్బారావు,శ్రీరామ్ ప్రవీణ్ కుటుంబం (శాశ్వతదాత) లుగా పాలు పంచుకొని దేవి కృప కు పాత్రులు లయ్యారు.వీరు ( చిత్రాలా కమల్ కుమార్ వారి బంధువులు) ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి నైవేద్య, మహా మంగళ కర్పూర హారతులు సమర్పించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన



**బాపట్ల అక్టోబర్ 06 (ఆంధ్రపత్రిక)** బాపట్ల కాపు ఉపాధ్యాయ, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసుకుని, డిగ్రీ, ఆపైన విద్యను అభ్యసిస్తున్న, విద్య పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న యువతి యువకులకు వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పోటీ పరీక్షల గురించి ఆదివారం అవగాహన తరగతులు అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం నందు జరిగాయి. ముఖ్యఅతిథిగా కాకి. యలమందరావు డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్, కావలి మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలు కు సిద్ధపడినప్పుడు, పరీక్షలు అంటే భయము కష్టము ఉండకుండా ప్రణాళిక బద్ధంగా తయారు కావాలని అన్నారు.

ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపు సేవా సంఘం తరపున ప్రతి సంవత్సరం అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రూ. 15 లక్షల పైబడి కాపు విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర విజయబాబు అధ్యక్షత వహించారు, గురజాల శ్రీనివాసరావు, పి రాజేంద్రప్రసాద్, ఇమ్మడిశెట్టి బాలాజీ, తటపర్తి శ్రీనివాసరావు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఆదిత్య కాంపిటీషన్స్ డైరెక్టర్లు : కామిశెట్టి ప్రణయ్, శ్రీమతి తన్నీరు రాజ్యలక్ష్మి, అమీర్ శెట్టి శ్రీధర్, శివయ్య పాల్గొని వివిధ బ్యాంకు పరీక్షలు, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఏ పి పి ఎస్ సి,ఉపాధ్యాయ,పోలీసు ,ఎక్సైజ్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు విద్యార్థులు, ఉద్యోగులు ఏ విధంగా సిద్ధపడాలి ఆయా పరీక్షల విధానము, మార్కులు, సమయము, ప్రశ్నాపత్రాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఏబిసి కెనాల్‌ను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**సంతమాగులూరు అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** మండలంలోని అదవి పాలెం గ్రామంలోని ఏబిసి కెనాల్ 18/0 ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గంలో 35 కి.మీ. మేర ప్రవహిస్తూ లక్షా 80 వేల ఎకరాలకు నీళ్లు అందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 ను ఎన్నెస్పీ అధికారులతో కలిసి మంత్రిగారు పరిశీలించారు.

సాగర్ ఆయకట్టు ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తక్షణమే నీరు వృధాగా పోకుండా కాలువలో పేరుకు పోయిన కంప, సిల్ట్ పూడికను తీయించాలని, అలాగే కాలువ అంతటా తిరిగి షట్టర్లకు రిపేర్లు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా షట్టర్లు ఏర్పాటు చేయించాలని, కాలువ పరివాహక ప్రాంతంలో జింగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎగువ పొలాలకు సైతం నీరు అందించాలని, పర్చూరుకు సైతం సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా పోలిరెడ్డి ప్రాజెక్టుపై స్పందిస్తూ.. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది కల్లా కొలుసుపాడు రిజర్వాయర్‌ను నీళ్లతో నింపుతామని, ఆగిపోయిన భవనాసీ రిజర్వాయర్ పనులను రీఎస్టిమేట్ చేసి పునః ప్రారంభిస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. ఇక గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు విరిగిపోతే గత ప్రభుత్వం రిపేర్ చేయించలేకపోయిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 10 గేట్లు ఏర్పాటు చేసామని, ఇంకో 2 గేట్లు కూడా త్వరలో ఏర్పాటు చేసి, త్వరలోనే గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను ద్వారా 90 వేల ఎకరాలకు నీళ్లు



అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ అధికారులు, కూటమి నాయకులు, మండల నాయకులు వాసిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గురు యాదవ్,కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది : మేరుగ



**బాపట్ల అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక):** కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగా నాగార్జున భరోసా ఇచ్చారు. నూతనంగా జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించాక ఆదివారం ఆయన బాపట్ల లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమి చెందాక వైకాపాలపై దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తమ కార్య కార్యకర్తలు ధైర్యంగా పార్టీ కోసం నిలబడి పోరాడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెడ్బుక్ పాలన నడుస్తుందన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు అధిష్టానం చేపట్టిందని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇప్పటికే ప్రజల్లో ప్రభావం కోల్పోయింది అన్నారు. కొందరు స్వార్థంతో పార్టీని వీడుతున్న నిజమైన కార్యకర్తలు మాత్రం పార్టీతోనే ఉన్నారని చెప్పారు. వైకాపా పార్టీకి ప్రజాబలం తగ్గలేదని ఏ కార్యక్రమం చేపట్టిన పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తలను ఏకతాటిపై తీసుకువచ్చి పార్టనీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్, దివ్యాంగుల నాయకుడు చల్ల రామయ్య, జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా దళితుల అభ్యున్నతికి కృషి చేద్దాం

**కందుకూరు కెవిపియస్ పతాకావిష్కరణ సభలో వక్తల పిలుపు..... తరతరాలుగా అణిచివేతకు గురై నేటికీ ఆర్థిక సమస్యలతోనే కొట్టుమిట్టాడుతున్న దళితుల అభ్యున్నతికై రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం డి.ఆనందబాబు.....**



**కర్నూలు అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక):** కోసిగి మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఏర్పాటుచేసిన కెవిపిఎస్ నూతన ఫోల్ కు ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల నీలి పతాకాన్ని ఆనంద్ బాబు ఎగరవేశారు. అంతకుముందు గ్రామంలోని బస్టాండ్ సెంటర్ నుండి గ్రామ వీధుల గుండా ఎస్సీ కాలనీ వరకు డప్పుల దరువులతో వందలాదిమంది కెవిపిఎస్ పతాకాలు చేబూని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎస్ఐ చర్చి ప్రక్కన కెవిపిఎస్ గ్రామ నాయకులు అయ్యన్న అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి.ఆనంద్ బాబు గ్రామ సర్పంచ్ తాయన్న వైసీపీ కోసిగి మండల నాయకులు బెట్టప్ప గౌడ్ టిడిపి నాయకులు బసవన్న గౌడ్ అయ్యన్న కెవిపిఎస్ మంత్రాలయం కౌతాళం కోసిగి మండల కార్యదర్శులు రామకోటి హనుమంతు గర్జి అంజి హెచ్ చిన్న మారయ్య రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ వ్యవసాయ కార్మిక సంఘం కోసిగి మండల కార్యదర్శి నాగేంద్ర పాల్గొనిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం హక్కుల తో పాటు పోరాడి సాధించుకున్న చట్టాలు జీవోలు ఎన్ని వచ్చినా దళితుల బతుకుల్లో పరిపూర్ణమైన మార్పు నేటికీ సాధ్యం కాలేదన్నారు. ఉద్యమ ఫలితంగా సాధించిన డప్పు చర్మకారుల పెన్షన్ లో సహితం రాజకీయ జోక్యం సరికాదన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా నేటికి నూటికి 90. శాతం మంది దళితులు ఆర్థిక హీనులుగానే జీవిస్తున్నారన్నారు. కెవిపిఎస్ గా పోరాడి ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించినా నిధుల కేటాయింపులోనూ కేటాయించిన నిధులను దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకే ఖర్చు చేయడం లోనూ లోపం కొనసాగుతోందన్నారు. దళితుల ఆర్థిక ప్రగతి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ కోసిగి మండల నాయకులు ముక్కురన్న ఆర్ హనుమంతు ఫిలిప్ జోజప్ప గ్రామ అధ్యక్ష కార్యదర్శులు జయన్న వసంత్ నాయకులు శంకరప్ప తిమ్మప్ప శాంతప్ప తోపాటు 250. మంది కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 4వ రోజు శరన్నవరాత్రుల పూజలు



**హిందూపురం, అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక):** ప్రపంచంలో పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన లేపాక్షి మండలంలోని శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీ దుర్గాదేవి అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకరణలో ప్రత్యేక పూలతో అలంకరణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నసమర్పణ కార్యక్రమం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ నిర్వహించారు. అదేవిదంగా పట్టణంలోని కోటలోని భవాని శంకర మఠంలో వెలసిన శారదా అమ్మవారికి 7200 గాజుల అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కొటిపి రోడ్డులోని మోడల్ కాలనీలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లికి అభిషేకం అలంకరణ పూజల అనంతరం లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో గంగమ్మ తల్లి దర్శనం కల్పించారు.

## 1997-98 పూర్వపు విద్యార్థుల సమ్మేళనం అట్టహాసం



**దేవనకొండ, అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక):** చిన్ననాటి స్నేహితులు దేవనకొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పూర్వ విద్యార్థులు 1997 -98 సంవత్సరమున పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు కలిసి దేవనకొండ సెంటర్ పెద్ద మసీదు నుండి దైవ సమానులైన గురువులకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలుకుతూ బానసంచాలు పేలుస్తూ ప్రధాన కూడలి లో ర్యాలీ తో బస్టాండు వరకు చేరుకొని లక్ష్మి రంగ కల్యాణ మండపం నందు దైవ సమానులైన గురువు లకు దుశాలవాలతో పూల మాల సమర్పించి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం చదువు కున్న విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ గానా మృతాలతో ఆనందంకు హద్దులు లేకుండా జీవితంలో మర్చిపోని జ్ఞాపకం గా గుర్తు పెట్టుకునేలా ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమం లో గురువులు పద్మజ, భక్తకన్నప్ప, రమేషు,రంగస్వామి పిఈటి,నారాయణస్వామి, శ్రీరాములు, హీదాయుతుళ్ళ రంగస్వామి, తిమ్మయ్య, ఉపాధ్యయులు, అధిక సంఖ్యలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

## విశ్రాంత ఉపాధ్యాయులకు సత్కారం

**అద్దంకి అక్టోబరు(ఆంధ్ర పత్రిక)** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు మైనంపాటి వీరరాఘవశర్మ మెమోరియల్ సంస్థ సంయుక్తంగా పట్టణం లోని మారంవారి సేవాసదన్ వేదికగా ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింద సభాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యత గురించి మాట్లాడారు ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం విద్యనే కాక నైతిక విలువలు సామాజిక బాధ్యతలను కూడా బోధిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు డా. యు. దేవపాలన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు వారు విద్యారంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ రకమైన పురస్కారాలు ఇవ్వడం ఎంతో గర్వకారణమని చెప్పారు మలాది శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వలన ఎంతో మంది విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు

పురస్కార ప్రదాత శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పురస్కార గ్రహీతలు చేసిన కృషి అనిర్వచనీయమని వారి సేవలను స్మరించుకుంటూ ఈ పురస్కారాలు ప్రదానం చేస్తున్నామని అన్నారు డా. తవనం వెంకటరావు ఎడ్యుకేషనల్ ఎపిఫని అధ్యక్షులు మాట్లాడుతూ మైనంపాటి వీరరాఘవశర్మ జ్ఞాపకార్థం ప్రతిష్టించిన ఈ పురస్కారాలు విశిష్ట ఉపాధ్యాయుల సేవలను గుర్తించేందుకు శాశ్వత గుర్తుగా నిలుస్తాయని అన్నారు డి. వి. యం. సత్యనారాయణ మాట్లాడుతూ బ్రిటీషు వారు మన విద్యావ్యవస్థను నాశనం చేశారని గుమస్తా ఉద్యోగాలకు పనికి వచ్చే చదువును మాత్రమే భారతీయ విద్యా ప్రణాళికలో చేర్చారని ఇప్పుడిప్పుడే మన విద్యావ్యవస్థ చక్కబడుతుందని పేర్కొన్నారు జాతి నిర్మాతలు ఉపాధ్యాయులని



సమాజమార్గదర్శకులు ఉపాధ్యాయులని అన్నారు

హనుమంతరావు గుడిపూడి అంజయ్య యర్రవోతు వీరస్వామి నిమ్మరాజు నాగేశ్వరరావు పురస్కార నూతనవస్త్రాలు జ్ఞాపికలతో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చప్పిడి వీరయ్య హనుమంతరావు రాధాకృష్ణమూర్తి రాఘవరావు మురళీసుధాకరరావు పోలిరెడ్డి సంకాబాబు అంజయ్య సత్యంమహమ్మద్ రఫీ భువనేశ్వరి సత్యనారాయణ జె. ప్రతాప్ గోపినాథం హరనాథ్ పట్టాభిరామారావు నరసింహారావ కామేశ్వరశర్మ బాలు కోటయ్య శేషతల్ప శాయి తదితరులు పాల్గొన్నారు



# ముత్యపు పందిరి వాహనసేవలో కళానీరాజనం

**తిరుమల, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మో త్సవాల్లో మూడవ రోజైన ఆదివారం రాత్రి ముత్యపు పందిరి వాహన సేవలో వివిధ రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 2 0 కళాబృందాలు, 541 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. ఆంధ్ర రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, పంజాబ్, కర్నాటక రా ష్టాలకు చెందిన కళా బృందాలు ప్రదర్శించిన తీరు భక్తులకు నయనా నందంతోపాటు మనోరంజకంగా సాగింది.

మణిపూర్, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రలకు చెందిన జానపద సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

తిరుపతికి చెందిన డా. మురళీ కృష్ణ బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణావతారం రూపకం, బెంగళూరుకు చెందిన దివ్యశ్రీ బృందం ప్రదర్శించిన దశావతార మహెూత్సవం, విశాఖపట్నంకు చెందిన మద్రి లలితా బృందం ప్రదర్శించిన శ్రీ నరసింహెూద్భవ ఘట్టం, మధ్యప్రదేశ్ రాష్టానికి చెందిన హర్సింగ్ వర్మ ప్రదర్శించిన గిరిజన జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి.

తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల విద్యార్థుల భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన అబ్బురపరిచి నది. శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, మచిలీపట్నం, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు చెందిన కోలాటాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

























# శ్రీవారి గరుడసేవకు విస్తృతమైన ఏర్పాట్లు

## - టీటీడీ ఈవో

**తిరుమల, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ;** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీ సాయంత్రం శ్రీ మలయప్ప స్వామి విశేషమైన గరుడ వాహనంపై సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు విహరిస్తారని టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు తెలిపారు.తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆదివారం సాయంత్రం ఎస్పీ శ్రీ సుబ్బరాయుడుతో కలిసి ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ....దాదాపు 2 లక్షల మంది భక్తులు గ్యాలరీల్లో వేచి ఉంటారు. గరుడ సేవ దర్శనం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్ వెస్ట్ కార్నర్, గోవిందనిలయం నార్త్ వెస్ట్ గేట్, నార్త్ ఈస్ట్ గేట్ల ద్వారా దర్శనం కల్పిస్తాం. వారి సౌకర్యార్థం అన్ని పాయింట్ల వద్ద అవసరమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు లగేజీని తీసుకెళ్లకుండా ఈ పాయింట్లలోకి ప్రవేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకలను అక్టోబరు 7వ తేదీ రాత్రి 9 గంటల నుండి అక్టోబరు 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు రద్దు చేయడమైనది. భక్తుల భద్రత దృష్ట్యా తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రజారవాణాను వినియోగించుకోవాలని కోరారు. ఆర్‌టిసి బస్సుల్లో దాదాపు 3 వేల రౌండ్ ట్రిప్పుల ద్వారా దాదాపు 3 లక్షల మందిని తరలించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుపతి, కడప, చిత్తూరు, శ్రీకాళహస్తి రూట్లలో కూడా పార్కింగ్ స్థలాల నుంచి తిరుమలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించడానికి మేము క్యూఆర్ కోడ్‌లను కూడా అందిస్తున్నాం. తిరుమలలోని బాలాజీనగర్, కౌస్తుభం ఎదురుగా, రాంభాగీచా బస్టాండ్, ముళ్లగుంట ప్రాంతాల్లో దాదాపు 25 చోట్ల



9 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ ఏర్పాట్లు చేశాం. తిరుపతిలోని అలిపిరి పాత చెక్‌పాయింట్ వద్ద రెండు వేల ద్విచక్ర వాహనాలు, వినాయకనగర్ క్వార్టర్స్, నెహ్రూ మున్సిపల్ పార్కు, భారతీయ విద్యాభవన్, దేవలోక్, అదనంగా శ్రీవారి మెట్టు వద్ద నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. భక్తులకు వైద్య సేవల కోసం మాడ వీధుల్లో నాలుగు మూలల్లో మొబైల్ క్లినిక్‌లు, 12 అంబులెన్స్‌లు, వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేశాం. గరుడసేవలో వాహనసేవను వీక్షించేందుకు మాడవీధులు, భక్తులతో రద్దీగా ఉండే మ్యూజియం, వరాహస్వామి విశ్రాంతి భవనం, అన్నదానం కాంప్లెక్స్, రంభగీచ విశ్రాంతి భవనం, ఫిల్టర్ హౌస్ తదితర ప్రాంతాల్లో 28 భారీ హెచ్‌డి డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశాం. గరుడ సేవను పర్యవేక్షించేందుకు 1250 మంది టీటీడీ నిఘా మరియు భద్రతా సిబ్బంది, 5 వేల మంది పోలీసులతో పాటు ఆక్టోపస్, గ్రే హౌండ్స్ బృందాలను కూడా ఏర్పాటు చేశాం. అన్నప్రసాదం, తాగు నీరు విస్తృతంగా ఏర్పాటు చేశాం. శ్రీవారి సేవకులు అన్ని గ్యాలరీలు మరియు వెలుపలి ప్రదేశాలలో భక్తులకు సేవలు అందిస్తారు.ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీమతి గౌతమి తదితరులు పాల్గొన్నారు.











# సింహ వాహనంపై మలయప్ప



## ఊరేగుతూ భక్తులను కటాక్షం

తిరుమల, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ; బ్రహ్మోత్సవాలలో మూడవరోజు ఆదివారం ఉదయం ఏడు గంటలకు శ్రీవారు సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అనంత తేజోమూర్తి శ్రీనివాసుడు రాక్షసుల మనసులలో సింహంలా గోచరిస్తాడని కీర్తి. భగవంతుని యొక్క అవతారాలలో నరసింహ స్వామి అవతారం నాలుగవది. శ్రీ విష్ణు సహస్రనామార్చనలో స్వామివారికి నామాంతరంగా సింహం అని స్తోత్రం చేయడం జరుగుతుంది. తాను నృసింహ రూపాన్ని ధరించిన స్వామి ఈ ఉత్సవాలలో సింహాన్ని అధిష్టించి రావడం - దుష్ట జన శిక్షణకు, సిష్ట జనరక్షణకు సంకేతం. సింహం పరాక్రమ గల జంతువు. అది చిన్న వయసు నుండే సాహసంతో మదగజాలని సంహరించగలదు. ఈ ఉత్సవంలో బ్రహ్మరథం మొదట రాగా గజాలు అశ్వాలు వృషభలు వివిధ కళాకారుల కళాబృందాలు, వేద పండితుల వేద ఘోషల మధ్య శ్రీనివాసుడు సింహ వాహనంపై తిరు వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ కార్యానిర్వహణ అధికారి శ్యామలరావు, అడిషనల్ కార్య నిర్వహణ అధికారి వెంకయ్య చౌదరి, ఉప కార్యనిర్వహణ అధికారి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.







# శ్రీవారి సింహ వాహన సేవలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు





శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 3వ రోజైన ఆదివారం ఉదయం సింహ వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఆంధ్ర రాష్ట్రంతో పాటు, పంజాబ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్టాలకు చెందిన 20 కళా బృందాలలో 530మంది కళాకారులు వారి వారి కళారూపాలతో శ్రీవారిని సేవించుకున్నారు. చెన్నైకి చెందిన శ్రీమతి పద్మప్రియ, మరియు తిరుపతికి చెందిన శ్రీమతి హేమమాలిని బృందాలు ప్రదర్శించిన భరతనాట్యం, వివిధ వేషధారణలు, తమిళనాడుకు చెందిన శ్రీ సురేశ్ వైష్ణవ సుగుమాన్ బృందాలు ప్రదర్శించిన మోహిని అట్టం విశేషంగా ఆకట్టుకున్నది. బెంగళూరుకు చెందిన శ్రీమతి దివ్యశ్రీ బృందం ప్రదర్శించిన నరసింహ నమనం కళా ప్రదర్శన భాగవతంలోని నరసింహావతారాన్ని కనుల ముందు సాక్షాత్కరింపచేసినది. రాజమండ్రికి చెందిన శ్రీమతి ఉమారాణి బృందం ప్రదర్శించిన మయూరి నాగిని నృత్యం కనువిందు చేసింది. పంజాబ్ జానపద కళారూపమైన జూమర్న పుష్కల బృందం ప్రదర్శించిన తీరు అబ్బుర పరిచింది. చెన్నైకి చెందిన ఉమామహేశ్వరి బృందం కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నది. తిరుపతికి చెందిన డా. వంశీధర్ చెంచులక్ష్మి బృందం నరసింహమూర్తి, ప్రహ్లాదుల రూపాలతో అలరించారు. మధ్యప్రదేశ్ కు చెందిన శ్రీ కె.ఎస్.వర్మ చెలియ అనే జానపద కళారూపం ఆకట్టుకుంది. తమిళనాడుకు చెందిన శ్రీమతి మీనాక్షి బృందం కథక్ నృత్యంతో అలరించారు. అనకాపల్లికి చెందిన శ్రీమతి భాగ్యలక్ష్మి, శ్రీకాకుళంకు చెందిన శ్రీమతి కృష్ణవేణి, తిరుపతికి చెందిన డా. రేణుకాదేవి, గూడూరుకు చెందిన శ్రీమతి చంద్రకళ, తిరుమలకు చెందిన శ్రీ శ్రీనివాసులు, విశాఖపట్నంకు చెందిన శ్రీ తాతయ్యలు కోలాట నృత్యాలతో భక్తులను తన్మయ పరచారు.









































# శ్రీఅన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్‌లోని శ్రీమహాలక్ష్మిఅమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న పూర్ణాదేవి అలంకారంతో ఉన్నఅమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లా డుతూ అమ్మవారిని ప్రతినిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటున్నారని చెప్పారు. అలాగే వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు వివరించారు. దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు.

సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న సాంస్కృ తిక కార్యక్రమాలకు భక్తుల నుంచి మంచి ఆదరణ కనబడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిళ్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మాతృ అర్చన



**మచిలీపట్నం, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్స వాల లో భాగంగా నాల్గవ రోజైన ఆది వారం ఆలయాలు భక్తుల తో కిక్కి రి సాయి. స్థానిక అజా ద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమే శ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీ దేవి, శ్రీ కన్య కా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకు మార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాబి షేకా లు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన మాతృ అర్చన కార్యక్రమంలో చిన్నారులు తమ తల్లులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజి ంచారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. సినీనటి చండిక మేఘనా శ్రీలక్ష్మి చేసిన సాంప్రదాయ నృత్యం ప్రేక్షకులను అలరి ంచింది. చిట్టి కుమారి ఆధ్వర్యంలో కోదండ రామ భజన మండ లి సభ్యులు చేసిన భజనలు శ్రోతలను భక్తి సంద్రంలో ముంచెత్తాయి. రాత్రి పంచ వాయి ద్యాలతో నక్షత్ర హారతి, మంత్ర పుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి.

# అగిరిపల్లి పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన డిఎస్పీ



**నూజివీడు అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక ):** నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ యొక్క ఆదేశాలపై ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ ఆదివారం నాడు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెడు నడత కలిగినటువంటి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ చెడు నడత కలిగినటువంటి వ్యక్తులతో మాట్లాడుతూ తెలిసి తెలియక శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విషయాలలో మీపై పోలీసు వారు షీట్ లను ఓపెన్ చేయడం వలన సమాజంలో మీ వలన మీ కుటుంబ సభ్యులకు చెడు నడత కలిగినటువంటి వారి యొక్క కుటుంబాలు అనే పేరును తొలగించాలి అంటే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలి అని మీరు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉంటే మీపై ఉన్నటువంటి సీట్లను తొలగించుట కొరకు ఉన్నతాధికారులకు సిఫార్సులు చేస్తామని మీరు మీ కుటుంబాలు యొక్క భవిష్యత్తు కొరకు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ కుండా ఉండాలి అని ఎవరైనా పోలీసు వారు విధించినటువంటి ఆశలను ఉల్లంఘించిన ఎడల మీపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్

## నూజివీడుని పారిశ్రామిక వాడగా అభివృద్ధి పరచాలి



**నూజివీడు, అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు ముత్యాల కామేష్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఇల్లూరి సుగుణ బాబు , ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత మాజీ అధ్యక్షులు కందులు రవి, జనసేన నాయకులు నేరుసు కృష్ణ ఆంజనేయులు , దద్దనాల శివ, నాయుడు శ్రీను, శ్రీ హేమ సామిల్ అధినేత కాశీ కృష్ణ తదితరులు .నూజివీడు నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ ఫారెస్ట్ రెవెన్యూ దేవాలయ భూములలో పారిశ్రామిక పార్కులు అభివృద్ధికి సహకరించవలసిందిగా నూజివీడు నియోజ కవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుకు మీ వంతుగా కృషి చేయవలసిందిగా ఎంఎస్ఎంఈ డిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ని ముత్యాల కామేష్ కోరినారు.

# కాశి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ కొండాలమ్మ





**వేమవరం గుడ్లవల్లేరు మండలం అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారు ఆదివారం శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు విశేష సంఖ్యలో అమ్మ వారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు. ఆలయ ఈవో ఏ కొండలరావు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ కొండాలమ్మ అమ్మవారు ఆదివారం శుద్ధ చతుర్ది ఉదయం ప్రాతఃకాలార్చన అనంతరం, ఉదయం 9 గంటలకు సహస్ర నామ కుంకుమార్చన, సమస్త వ్యవసాయాభివృద్ధి, వ్యాపారాభి వృద్ధికి, శ్రీ మేధాసూక్త మూర్తి, సుదర్శనం శ్రీ అమ్మవారి మూల మంత్ర హవనములు మరియు భక్తుల సకల అభివృద్ధికి శ్రీ మేధా దక్షిణామూర్తి సుదర్శన హోమం అత్యంత వైభవముగా నిర్వహించారు. మద్యాహ్నం నటరాజ భక్త సమాజం, మంగళా పురం వారిచే భజనా కార్యక్రమం జరిగింది. మద్యాహ్నం శ్రీ గీతా భక్త సమాజం, చింతలమాడ వారిచే భజనా కార్యక్ర మంజరిగింది. సాయంత్రం శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం రాజమహేంద్రవరం వారిచే నిర్వహించిన శ్రీ హేమాద్రి బద్రీనాథ్ శిష్య బృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీ ఎన్టీఆర్ కళా పరిషత్ చల్లపల్లి వారిచే సినీ స్టేజి యాక్ట ర్ల కాంబి నేషన్ లో వివిధ కార్యక్రమములు భక్తుల్ని విశేషంగా అలరించాయి. ఆలయ ఈవో ఏ.కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వర రావు, గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బందితో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ కుటుంబ సమేతం గా విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమములో పాల్గొన్నారు. గతంలో శ్రీ అమ్మవారి దేవ స్థానం నందు కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన కానూరి సురే శ్ బాబు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అమ్మ వారి దేవస్థానం నందు నేడు అనగా ఐదవ రోజు జరిగే కార్యక్రమాలు యధావిధిగా జయప్రదం చేయాలని ఆలయ ఈవో ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మురికివాడలకు సైతం వైద్య సేవలు చేరాలి

## -నజీర్ అహ్మద్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే



**గుంటూరు, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందాలని, ఆ దిశగా ప్రభు త్వం అడు గులు వేయడం హర్షణీయమని గుంటూరు తూర్పు శాసనసభ్యు లు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈనెల 6వ తేదీ పాత గుంటూరు యాదవ హైస్కూల్ ప్రాంగణంలో మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వ హించిన వైద్య శిబిరాన్ని నజీర్ అహ్మద్ ప్రారంభించారు. పాత గుంటూరు పరిసర ప్రాంతాలలో మానవత చేపడుతున్న పలు కార్యక్రమాలు అభినందనీయమని వారు కొనియాడారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇటీవల ప్రమాదవశాత్తు కాలు కోల్పో యిన బాధితురాలికి కృత్రిమ కాలు అమర్చడంలో మానవత కృషి ప్రశంసనీయమన్నారు. తాను కూడా ఎనిమిది మందికి కృత్రిమ కాలు ఏర్పాటు చేయడంలో సహకారం అందించినట్టు తెలిపారు. మానవత మెడికల్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల లో ప్రజల ఆరోగ్యం కీలకమని, మెరుగైన ఆరోగ్యాన్ని అందించే దిశగా మానవత పలు వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, దాతల ఆర్థిక సాయంతో మరియు సభ్యుల సమయ దానంతో మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మానవత చైర్మన్ పావులూరు రమేష్ మాట్లాడుతూ పాత గుంటూరు ప్రజలు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి మానవతలో సభ్యులుగా చేరి సంస్థ చేపడు తున్న పలు కార్యక్రమాలలో భాగస్వామ్యం కావా లని కోరారు. మానవత చేపడుతున్న పలు కార్యక్రమాలకు వెన్ను దన్నుగా నిలుస్తూ, మానవతలో సభ్యునిగా చేరిన నజీర్ అహ్మద్ కి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపి, మానవత సభ్యత్వ రసీదుని అందజేసారు. డాక్టర్ హైదర్, డాక్టర్ దీప్తి, డాక్టర్ రవీంద్ర గోపి, డాక్టర్ నీరేన్ ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అశోక్, మీరావలి, మానవత సభ్యులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మణికుమార్, గురవారెడ్డి, ఉప్పల సాంబశివరావు, చావా శివాజీ, మేకల రామారావు, ఆనంద్, కె సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజర్ మూర్తి తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అండర్ - 14, 19 బాలుర ఫ్రీస్టైల్ బాలుర చాంపియన్ కృష్ణా జిల్లా

## బాలికల విభాగంలో సత్తా చాటిన చిత్తూరు- గ్రీకో రోమన్ లో తిరుగులేని నెల్లూరు



**విజయవాడ రూరల్, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రెజ్లింగ్ టోర్నమెంట్ లో అండర్ - 14, 19 బాలుర ఫ్రీస్టైల్ చాంపియన్ షిప్ ను కృష్ణా జిల్లా కైవసం చేసుకుంది. అలాగే బాలికల చాంపియన్ షిప్ ను చిత్తూరు జట్టు కైవసం చేసుకుంది. కాగా అండర్ -17, 19 విభాగాల గ్రీకో రోమన్ చాంపియన్ గా నెల్లూరు జట్టు నిలిచింది. స్కూల్ గేమ్స్ ఎన్టీర్ జిల్లా ఆధ్వర్యంలో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడు రోజులపాటు స్థానిక అశోక్ ఫంక్షన్ హాల్ లో పోటీలను నిర్వహించింది. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు శనివారం రాత్రి ముగి శాయి. ఈ కార్యక్రమానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా సదరన్ సీనియర్ జనరల్ మేనేజర్ కే నాగ మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా విభాగాలలో చంపి యన్లుగా నిలిచిన జిల్లా జట్లకు ఆయన ట్రోఫీలు అందజేశారు. అంతకుముందు వ్యక్తిగతంగా బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా నాగ మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం హర్షణీయ మన్నారు. నేడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కేవలం చదువుకే ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అలాంటి తరుణంలో 700 మంది విద్యార్థులు రెజ్లింగ్ పోటీలలో పాల్గొని గెలుపు కోసం పోటీ పడటం ముదావహమన్నారు. క్రీడలలో సాధించే పతకాలు భవిష్యత్ లో ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగాలలో అదనపు అర్హతలుగా ఉంటాయని చెప్పారు. క్రీడాకారులు చదువుకు కూడా ప్రాధా న్యం ఇస్తేనే వారు సాధించిన పథకాలకు విలువ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్కూల్ గేమ్స్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుతంగా రాణించిన వారిని ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేసినట్టు తెలిపారు. ఆ జట్టు త్వరలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాయని తెలిపారు. పోటీల నిర్వహణ బాగుందని, అందుకు నున్న హై స్కూల్ హెచ్ఎం, వ్యాయమ ఉపాధ్యాయులను అభినందించారు. హెచ్ఎం వజ్రాల భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పరిశీలకుల రమేష్, వెంకట కృష్ణ, నున్న హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నరెడ్ల సత్యనా రాయణ రెడ్డి, గుంటక శివ శేషిరెడ్డి (బాబు), అశోక్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కొండేటి రాంబాబు, రెజ్లింగ్ పితామహుడు భూషణం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) రెజ్లింగ్ కోచ్ లు మనోహర్, ఉదయ్, పూర్ణ, పోటీల నిర్వాహక కమిటీ కార్యదర్శి టీ శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు మద్దినేని వెంకట సత్యప్రసాద్, చంద్రమోహన్, సునీత, రెజ్లింగ్ కోచ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# లాలించి పాలించే అమ్మలగన్న అమ్మ శ్రీ లలితా దేవి

## లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన బంటుమిల్లి శ్రీ కనకదుర్గమ్మ తల్లి...



**బంటుమిల్లి ,అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో నాల్గవ రోజు ఆదివారం కనక దుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. పూర్వం భండాసురుడు అనే రాక్షసుని సంహారానికి ఆదిశక్తి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అవతరించింది. బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాల యంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం, ప్రసాద వితరణ వగైరా హైదరాబాదు వాస్తవ్యులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, శ్రీమతి సౌజన్య దంపతులు నిర్వహించారు. దశరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యమైన అమ్మవారి అవతారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారు సింహాసనంపై కూర్చుని ఉండగా లక్ష్మీ సరస్వతులు వింజామరలు వీస్తుండగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ఆమె దర్శనం చేసుకుంటారు. చేతిలో ఆయు ధాలతో పాటు చెరుకుగడ పట్టుకుని భక్తులను "లాలించి పాలిస్తుందని చెబుతారు. ముగ్గురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ అని లలితా దేవిని పూజిస్తారు. ఆమె ఒడిలో కుమార స్వామి కూర్చుని వుంటాడని అందువల్ల ఆమెను "స్కంద మాత" అని కూడా పిలుస్తారు. సంతానం కోసం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిని పూజిస్తే సంతానం కలుగుతుందని అంతేకాకుండా ఈమెను పూజిస్తే ఈతి బాధ లు వుండవని, సరస్వతీ, మహా లక్ష్మీ, దుర్గను కూడా పూజించినట్లు అవుతుందని చెబుతారు. ప్రశా ంతమైన చల్లని చూపుతో లలితా దేవి భక్తులకు అభయం ఇస్తుంది, మరోప్రక్క దుష్ట సంహారం చేస్తుం దని ఆమె అవతార పరమార్థం ఏమిటో భక్తులకు తెలియచేస్తుందని చెబుతారు. మహిళలు కుంకుమ పూజలు, శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేస్తారు. బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయం ధర్మకర్త శ్రీ గరికిపాటి కూనారావు దశరా శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాము

## కూటమి నాయకులు



**కోడూరు, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డనియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కవా నిదారిలో అగ్నిప్రమాద బాధితుడు, జనసైనికుడు పచ్చా వీరబాబును వెంకట్రామ్ పరామర్శించి తమవ ంతు సహాయం అందచేశారు. రూ.5వేలు ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందచేశారు. ప్రమాదంలో గాయపడిన గేదెలను పరిశీలించి వాటికి అందిస్తున్న చికిత్స, వాటి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబం కోలుకునేందుకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ నాయకుడు చిట్టిప్రోలు ఉత్తేజ్ తనవంతుగా రూ.5వేలతో నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. బాధితులకు తమవంతు సహాయం అందిస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులను ఈ సందర్భంగా వెంకట్రామ్ అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, జనసేన పార్టీ కోడూ రు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కూటమి నాయకులు ఉల్లి శేషగిరి, యర్రంశెట్టి దామోదర్, కోట సుబ్బారావు, కడవకొల్లు నాంచారయ్య, మద్దూరి కాంతారావు, తోట సోమశేఖర్, గోగినేని సోమశేఖర్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, బచ్చు వెంకటేష్, జరుగు పోతరాజు, నాగ అనసూరయ్య, సనకా జగన్, చందు రామయ్య, అప్పికట్ల వినోద్, దామెర్ల నారాయణ, లతీఫ్ పాల్గొన్నారు.

# రాంపిళ్ళ అచ్యుతరావుకు పలువురి నివాళి



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపిళ్ళ అచ్యుత రావు వర్ధంతి కార్యక్రమం ఆదివారం చిట్టినగర్ బంగారయ్యకొట్టు సందులోగల ఆయన స్వగృ హం వద్ద ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర మేయర్ రాయన్ భాగ్యలక్ష్మి ,రాయ న నరేంద్ర దంపతులు హాజరై స్వర్గీయ రాంపిళ్ళ అచ్యుతరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని అచ్యుతరావు కుమారులు రాంపిళ్ళ మహేష్,వాసు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీపిళ్ళ సన్యాసిరావు,రాంపిళ్ళ వెంకటేశ్వరరావు , శీరం వెంకట్రావు, లింగిపిల్లి రామకృష్ణ,పణుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు పిళ్లా వెంకటరమణ అంతిమయాత్ర



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** తెలుగు దేశం నాయకులు పిళ్లా వెంకటరమణ అంతిమ యాత్ర ఆది వారం జరిగింది. గొల్లపాలెంగట్టు అరుణ కాన్వెంట్ వద్ద ఉన్న వెంకటరమణ స్వగృహం నుండి ఆయన అంతిమ యాత్ర ప్రారంభం కాగా పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు ఘన ంగా నివాళులు అర్పించారు. విజయవాడ ఎంపీ కార్యాలయ ప్రముఖులు జగన్మోహన్‌రావు, వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన మహేష్, కార్పొరేటర్లు యలకల చలపతిరావు,బోయ సత్తిబాబు, శ్రీ నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, పలువురు దేవస్థానం కమిటీ సభ్యులు హాజరై దివంగత వెంకటరమణకు నివాళులర్పించారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. తెలుగు దేశం నాయకులు, ప్రముఖ న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు (పీ సీ) కు దివంగత వెంకటరమణ స్వయానా అన్నయ్య. కాగా వెంకటరమణ అంత్యక్రియలు కృష్ణలంకలోని స్వర్గపురిలో జరిగాయి.

# లలితా త్రిపుర సుందరిగా శ్రీ విశ్వ మాత



**విజయవాడ, అక్టోబర్ 6, (ఆంధ్రపత్రిక) :** ఆధ్యాత్మిక విశ్వ గురువులు , ది సైంటిఫిక్ సెయింట్ , పూర్ణ గురువులు శ్రీ శ్రీ శ్రీ విశ్వ స్ఫూర్తి గురు దేవుల దివ్య ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆఫీస్ , ఎ.పి., మధురా నగర్ లో కొలువై ఉన్న శ్రీ విశ్వ మాత వారు " దసరా" సందర్భంగా వివిధ రూపాల లో పూజలం దుకుంటున్నారు . పూజా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు లలితా త్రిపుర సుందరి గా దర్శన మిస్తున్నారు . పూజానంతరం భక్తులందరూ శ్రీ గురు దేవులు అనుగ్రహించిన విశ్వశక్తి సమన్వి త మూల మంత్రమును జపించి, గురుదేవులకు పాద పూజ నిర్వహించారు. శ్రీ గురు దేవుల ఆశీస్సు లందుకొన్న అనంతరం ప్రసాదాలు పంచారు . ఈ విధంగా తొమ్మిదిరోజులూ ఆరాధించి, విజయ దశమి నాడు డా. కే. ఎల్. రావు భవన్‌లో వేడుకలు నిర్వహిం చనున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ సదాశివ రావు తెలిపారు . ఈ కార్యక్రమానికి స్ఫూర్తి కుటుంబ సభ్యుల తో పాటు ట్రస్ట్ కోశాధికారిచొప్పరపు నారాయణరావు ,స్త్రీ శక్తి సోషల్ స్ఫూర్తి ట్రస్ట్ శ్రీమతి ప్రమీల ,శ్రీమతి గంగా భవాని మరియు జోనల్ ఇంచార్జి రత్న కిశోరె బాబు పాల్గొన్నారు.

# బాలిక ఘటనపై రాజకీయం మానుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

హెూంమంత్రి తెలిపారు. చిన్నారి హత్యకు గురికావడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో వందలమందిపై అత్యా చారాలు జరిగాయని తీవ్రంగా విమర్శిం చారు. ఒక్కరోజు జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాలేదన్నారు. చిన్నారి హత్యకేసును వైసీపీ రాజకీయం చేస్తోందన్నారు. చిన్నారిపై అత్యాచారం జరగలేదని, చిన్న గాయం లేదని పోస్టుమార్టం రిపోర్టులో తేలిందని హెూం మంత్రి అనిత వెల్లడించారు. ఇదిలా ఉండగా.. అస్ఫియా కుటుంబసభ్యులతో సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు.అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారి మృతి అత్యంత బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి మేమందరం అండగా ఉంటామని భరోసా ఇవ్వడానికి వచ్చామన్నారు.వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి తెలిపారు. వైసీపీ నేతలు చిన్నారి హత్యను కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు.అత్యాచారం జరిగిందని అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని కుట్రలు చేస్తున్నాకరన్నారు.

# పరిహారం అందని బాధితులకు శుభవార్త..

(మొదటిపేజీ తరువాయి)

వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నట్లు తెలిపింది. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్ జిల్లాలో 15 వేలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4,620 కుటుంబాలతో సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది.

# మాకు ఉద్యోగ భద్రత కల్పించండి..

(మొదటిపేజీ తరువాయి)

కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్రకార్యాలయంలో ఉప ముఖ్యమంత్రిని కలిశారు.రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, 3 నెలలుగా జీతాలు ఇవ్వలేదని పవన్ దృష్టికి తెచ్చారు.తమకు ఉద్యోగ భద్రత కల్పించి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ జీతాలు క్లియర్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని పవన్ హామీ ఇచ్చారు. ఉద్యోగం తిరిగి ఇప్పించి ఆదుకోవాలంటూ సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గత పదేళ్లుగా హెల్పర్‌గా పని చేస్తున్న తనను 3 నెలల క్రితం విధులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువు పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు. వెంటనే అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని ఉపముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# మద్యం షాపుల ఎంపిక..

**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** నూతన మద్యం పాలసీ 2024-26ను అనుసరించి మద్యం షాపుల ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియలో పాల్గొనవలసిన వ్యక్తి తన తరుపున ఇతరులకు అధీకృత అనుమతిని ఇవ్వవచ్చని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ సంచా లకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఒక వ్యక్తి ఒక దుకాణం కోసం దాఖలు చేసే దరఖాస్తుల సంఖ్యపై ఎలాంటి పరిమితి లేదని, అదే క్రమంలో ఒక వ్యక్తి నిర్వహించగల దుకాణాల సంఖ్యపై కూడా పరిమితి విధించలేదని, ఎన్ని షాపులకైనా ఒకేవ్యక్తి దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేసారు. ఈ పరిస్థితులలో నిర్దేశిత దుకాణం కోసం దరఖాస్తుదారుల ప్రతినిధులు అతని తరుపున దరఖాస్తులు దాఖలు చేయడానికి, డ్రాలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపధ్యంలో అధికార ప్రక్రియను సులభతరం చేస్తూ స్వీయ ధృవీకరణ కోసం ఐడి ఆధారిత ప్రామాణీకరణతో కూడిన ప్రొఫార్మా విడుదల చేసామని నిషాంత్ కుమార్ తెలిపారు. దీనిని దరఖాస్తుదారులు విస్తృత భాగస్వామ్యం కోసం ఉపయోగిం చవచ్చున్నారు. సూచించిన విధానంలో సాధారణ తెల్ల కాగితంపై దరఖాస్తుదారుని పేరు, అధీకృత వ్యక్తి పేరు వంటి వివరాలు నమోదు చేసి అధికా రులకు అందచేస్తే సరిపోతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు, డిప్యూటీ కమీషనర్‌లు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని, తదనుగుణంగా వ్యవహరించవలసి ఉందని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ సంచా లకులు అదేశించారు.

# మధ్యప్రదేశ్‌లో డ్రగ్స్ కలకలం..

(మొదటిపేజీ తరువాయి)

ఫ్యాక్టరీలో రూ.1,800 కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ విష యాన్ని గుజరాత్ హెూంశాఖ సహాయక మంత్రి హర్ష సంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారు చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో గుజరాత్ ఏటీఎస్, ఢిల్లీకి చెందిన ఎన్‌సీబీ సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వ హించాయి. ఎండీ డ్రగ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.1,800 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఫ్యాక్టరీలో మరింత ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు.దీంతో పాటు ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సహాయక మంత్రి హర్ష సంఘవి 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. "ఏటీఎస్, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతో శ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తాం" అని పేర్కొన్నారు.

# వడ్డీరేట్లు యథాతథం

(మొదటిపేజీ తరువాయి)

కోత విధించొచ్చని అభిప్రాయపడుతున్నారు.ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బీఐ అప్రమత్తంగా వ్యవహరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెంపు, భౌగోళిక రాజకీయ పరిణామాలను చూస్తుంటే వడ్డీరేట్లలో కోత ఉండదని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ప్రారంభంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్ సెట్టింగ్ ప్యానల్ మానిటరీ పాలసీ కమిటీని పునరుద్ధరించింది. కొత్తగా ముగ్గురు వ్యక్తులను నియమించింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో 'ద్రవ్య పరపతి విధాన కమిటీ అక్టోబర్ 7- 9 మధ్య సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ నిర్ణయాలను అక్టోబర్ 9న దాస్ ప్రకటించనున్నారు.గత ఏడాది ఫిబ్రవరి నుంచి వడ్డీరేటును 6.5 శాతం వద్దే ఉంచింది. ఇప్పటి వరకు దాన్ని సవరించలేదు. అక్టోబర్‌లో జరిగే సమావేశంలో వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఈ నెలలోనే ఆ రేట్లు యథాతథంగా కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్‌లో రేట్లు తగ్గింపు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# నరేంద్ర మోదీపై ఖర్గే విమర్శలు

(మొదటిపేజీ తరువాయి)

రంగంలోని సమస్యలను లేవనెత్తారు."మోదీ ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు శాపంగా మారాయి. మోదీజీ.. మీరు పాత ప్రసంగాలనే పునరావృతం చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు. 2013-14 నుంచి నేటి వరకు గృహ సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి. జీడీపీలో గృహ రుణం ఎన్నడూ లేని విధంగా పెరిగింది. కొవిడ్ సమయం నుంచి ప్రజలకు ఆదాయం కంటే ఖర్చు రెట్టింపైంది" అని ఖర్గే 'ఎక్స్'లో పేర్కొన్నారు."గతేడాదితో పోలిస్తే.. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగాయి. ధరల పెరుగుదల భాజపా తీసుకున్న నిర్ణయం. అసంఘటిత రంగాన్ని నాశనం చేయడంతోనే ఈ పరిస్థితి దాపురించింది. యూపీఏ హయాంలో పెరిగిన భారత్ ఎగుమతుల లాభాలను మీ విధానాలతో విస్మరించడం వల్లే 10ఏళ్లలో మేకిన్ ఇండియా ఘోరంగా విఫలమైంది" అంటూ మండిపడ్డారు. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ భాజపా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపా ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. "గోవాలో భాజపా ఉద్దేశపూర్వకంగా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. అక్కడ సామరస్యం దెబ్బతింటోంది. దీనికి కారణం కాషాయ పార్టీనే. గోవాలో భాజపా వ్యూహమేంటో స్పష్టమవుతోంది. పర్యావరణ నిబంధలను ఉల్లంఘిస్తోంది. అక్కడి ప్రాంతాలను దోచుకుంటోంది. ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తోంది.

# సిఎం ఢిల్లీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకొని, సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు.అనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమవుతారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో మంగళవారం భేటీ కానున్నారు.బుడమేరు వరదలపై కేంద్రానికి నివేదిక ఇచ్చిన తర్వాత చంద్రబాబు.. ప్రధానిని కలవడం ఇదే తొలిసారి. రైల్వే జోన్, సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం, వరద నిధులపై చర్చించే అవకాశముంది. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతి నిర్మాణానికి నిధుల్లో ఆటంకం లేకుండా చూడాలని చంద్రబాబు కోరనున్నట్టు సమాచారం.

# ఆ పెళ్లిళ్ల ఖర్చు రూ.6 లక్షల కోట్లు

**ఢిల్లీ,అక్టోబరు 6 :** ఏడాది నవంబర్, డిసెంబర్‌నెలల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ సుముహూర్తాల్లో దాదాపు 48 లక్షల వివాహాలు జరుగుతాయని, దాదాపు రూ.6 లక్షల కోట్లను ఖర్చు చేయబోతున్నారని సి ఐ ఏ టి అంచనా వేస్తోంది. నవంబర్ 12, 13, 17, 18, 22, 23, 25, 26, 28, 29, డిసెంబర్ 4, 5, 9, 10, 11, 14, 15, 16 తేదీల్లో కళ్యాణ ఘడియలు ఉన్నాయి.

# గాజాపై మరోసారి దాడులు..

(మొదటిపేజీ తరువాయి)

తలదాచుకుంటున్నారని తెలుస్తోంది. ఉత్తర గాజా, దక్షిణ బెరూత్‌పై పట్టు పెంచుకునే ప్రయత్నంలో భాగంగానే ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు వార్తలొస్తున్నాయి.ఇరాన్ అక్టోబర్ 1న ఇజ్రాయెల్‌పై బాలిస్టిక్ క్షిపణులతో దాడికి పాల్పడింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 180 మిస్సైల్స్ వర్షం కురిపించడంతో అప్పటి నుండి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధపూరిత వాతావరణం నెలకొని ఉంది. క్షిపణులతో తమ దేశంపై దాడి చేసి ఇరాన్ పెద్ద తప్పు చేసిందని.. అందుకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్ అభిప్రాయపడింది. దీంతో ఇజ్రాయెల్ ఎప్పుడు, ఏ వైపు నుండి విరుచుకుపడుతుందా అనే పరిస్థితి నెలకొని ఉంది. ఈ తరుణంలోనే ఇజ్రాయెల్ మిలిటరీ బలగాలు గాజాలోని మసీదుపై ఇలా దాడికి పాల్పడటం జరిగింది.ఇదిలావుంటే మరోవైపు మధ్యధరా సముద్రంపై ఇజ్రాయెల్ రెండు డ్రోన్లని కూల్చేసింది. లెబనాన్‌లో ఉన్న హెజ్బొల్లా, హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతోంది. లెబనాన్ గడ్డపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ సిరియా, ఇరాక్, యెమెన్‌లోని ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ సంస్థలు



ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ వైపు వస్తున్న రెండు డ్రోన్లని ఆ దేశ రక్షణ బలగాలు మధ్యధరాసముద్రంపైనే కూల్చేశాయి.

# ప్రభుత్వ విధానాలు పాటించాలి

◆ అక్టోబరు 15 నుండి ఇసుక డిమాండ్‌కు అనుగుణంగా లభ్యత

◆ అబ్కారీ, భూగర్భ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా



**అమరావతి,అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** రానున్న వేసవికా లంలో నెలకొనే ఇసుక డిమాండ్‌కు అనుగుణంగా లభ్యత పెంపుకు అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేస్తున్నామని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, అబ్కారీ, భూగర్భ, గనుల శాఖ ముఖ్య కార్యాదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ 2024 జులై 8 నుండి అమలులోకి తీసుకురాగా, స్టాక్‌యార్డ్‌ల వద్ద 4.8 లక్షలు, డి-సిల్టేషన్ పాయింట్లు వద్ద 54 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం సిద్దంగా ఉందన్నారు. రోజువారీ సరఫరా సామర్థ్యం 37,000 మెట్రిక్ టన్నులు కాగా, అక్టోబర్ 2024 నుండి మార్చి 2025 వరకు 1.5- 1.75 కోట్ల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటుందని అంచనా వేసామని మీనా తెలిపారు. డిమాండ్‌ను తీర్చడానికి సిద్దం చేసిన కార్యాచరణ ప్రణాళికను అనుసరించి డి-సిల్టేషన్ పాయింట్లు (28) నుండి 54 లక్షలు, మాన్యువల్ రీచ్‌లు (108) నుండి 70 లక్షలు, సెమీ-మెకనైజ్డ్ రీచ్‌లు (48) నుండి 140 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక సేకరిస్తామన్నారు. ప్రస్తుతం, డి-సిల్టేషన్ పాయింట్లు, మాన్యుల్ రీచ్‌లకు అన్ని అనుమ తులు ఉన్నాయని, ఆగస్టు 15 నుండి డి-సిల్టేషన్ పాయింట్ల నుండి కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయ న్నారు. వర్షాకాలంలో నది ఒడ్డున ఇసుక మైనింగ్ కార్యకలా పాలపై పరిమితి కారణంగా అక్టోబర్ 16 నుండి మాన్యువల్ రీచ్‌ల నుండి కార్య కలాపాలు ప్రారంభిస్తామన్నారు. ఈ రెండు మార్గాల ద్వారా దాదాపు 1.25 కోట్ల మెట్రిక్ టన్నులు సమకూరుతుందన్నారు. సెమీ-మెకనైజ్డ్ రీచ్‌ల ను ఆపరేట్ చేయడానికి అనుమతుల ప్రక్రియ ప్రాసెస్‌లో ఉండగా డిసెంబర్ నాటికి మరో 140 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రారంభమవుతుంద న్నారు. పట్టా భూముల నుండి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, వీరంతా ఇసుక మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో ఇసుక డీ-కాస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ముఖేష్ కుమార్ మీనా అభ్యర్థించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీలు భవిష్యత్తులో ఇసుక సరఫరాను సులభతరం చేయడానికి ఇసుక చేరిన ప్రాంతాలను మరింతగా గుర్తిస్తా యన్నారు. ధరల హెచ్చుతగ్గులు, రవాణాదారుల దోపిడీ లేకుండా ఉండేలా రాష్ట్రం అంతటా ఒకే విధంగా రేట్లు నియంత్రించబడగా, వినియో గదారులకు ఇసుకను రవాణా చేయడానికి వారి స్వంత వాహనాలను ఎంచు కోవచ్చు లేదా నిర్ణీత రేటుతో ప్రభుత్వం అందించిన రవాణాను ఎంచుకోవచ్చని మీనా వివరించారు. సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్", ఆన్‌లైన్ పోర్టల్‌లో వెబ్‌సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ప్రతి వారం, ఇసుక సరఫరా సామర్థ్యం మేరకు రాబోయే వారానికి ఒకేసారి విడుదల చేస్తుండగా, భవి ష్యత్తులో మిగిలి పోయిన వారంవారీ సరఫరాలో కొంత భాగాన్ని "తత్కాల్" తరహాలో అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో అత్యవసర ఇసుక అవసరాలను తీర్చడానికి వారపు సామర్థ్యంలో 10 శాతం నిల్వను కలిగి ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పరంగా ఎటువంటి రుసుము వసూలు చేయటం లేదని, కేవలం సీనరేజి, నిర్వహణ, జిఎస్టి, రవాణా ఖర్చులు మాత్రమే ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. అక్రమ కార్యకలాపాల నిరోధం, వనరుల రక్షణతో సహా ఇసుక తవ్వకం, రవాణా, మైనింగ్ వంటి వాటిపై ప్రభుత్వ విధానాలను ఖచ్చితంగా పాటించేలా ప్రతి జిల్లాలో బహుళ-విభాగ అధికారులతో (గనులు, రెవెన్యూ, పోలీస్, పర్యావరణం) జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ పనిచేస్తుందన్నారు.

# ఎపికి హెచ్చరిక ప్రకటించిన బంగాళాఖాతం

(మొదటిపేజీ తరువాయి)

అనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ వర్షాలు కురుస్తున్నాయి. ఒక్కసారిగా భారీ వర్షాలు కురుస్తున్న పరిస్థితి కూడా లేకపో లేదు. బంగాళాఖాతంలో అల్ప పీడన ద్రోణి ఎఫెక్ట్ బంగాళాఖాతంలో రెండు అల్పపీడన ద్రోణులు ఏర్పడుతున్నాయి. వీటివలన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతా లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు సమీపంలోని నైరుతి బంగాళాఖాతంలో ఈ నెల 7, 8 తేదీలలో తుఫానుకు అవకాశం ఉందని కూడా అంచనా వేసింది. కోస్తా, రాయల సీమలోని పలుచోట్ల వర్షాలు రానున్న 24 గంటలలో కోస్తా, రాయలసీమలోని పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నేడు ఈ జిల్లాలలో మోస్తరు వర్షాలు ఏపీలో ఈ రోజు పార్వతీ పురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణా సంస్థ అంచనా వేస్తుంది.ఏపీలోని ఈ జిల్లాలలో తేలికపాటి వర్షాలు అంతేకాదు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల,కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీ సత్యసాయి, వైయస్ఆర్ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు, నాలుగు రోజులు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు వాతావరణ శాఖాధికారులు. నిన్న ఏపీలో ఈ జిల్లాలలో వర్షాలు ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్పపీడనం ప్రభావంతో నిన్న పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు గా అల్లూరి జిల్లా, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, ప్రకాశం, వైయస్ ఆర్ జిల్లా, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరు పతి జిల్లాల్లో పలుచోట్ల వర్షం కురిసింది. ఆయా జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. రానున్న మూడు, నాలుగు రోజులు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు.



# పెరిగిన టమాటా ధరలు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి రూ.30 పలికిన టమాటా ధర ఇప్పుడు భారీగా పెరిగింది. గత పదిహేను రోజుల్లో అయితే ఈ కూరగాయ ధర డబు ల్ అయింది. ప్రస్తుతం హెూల్ సెల్ మార్కెట్‌లో కిలో టమాటా రూ.70 నుంచి రూ.80 పలుకుతోంది. ఇక రిటైల్ అయితే రూ.100 దాటినట్లు తెలుస్తోంది. డిమాండ్ కు సరిపడ టమాటా రాకపోవడమే ఇందుకు కారణమని కూరగాయ వ్యాపారులు చెబుతున్నారు. ఆ మధ్య కురిసి భారీ వర్షాలకు టమాటా పంటలు దెబ్బతిన్నాయని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు. హైదరాబాద్ కు తెలంగాణలోని జిల్లాల నుంచి కాకుండా రాయలసీమ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టమాటా వస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి పంట రాక తగ్గడంతో పాటు.. రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గడంతో ధరలు పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. సాధారణంగా టమాటా ధర వేసవి కాలంలో ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ధర తక్కువగా ఉండాలి. భారీ వర్షాలతో దిగుబడి తగ్గి ధర పెరిగినట్లు చెబుతున్నారు. ఈ ధరలు మరో నెల పాటు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు. కొత్త పంట చేతికి వచ్చే వరకు ఇవే ధరలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఉల్లి ధరలు కూడా భారీగానే పెరిగింది. రిటైల్ మార్కెట్ లో కిలో ఉల్లి రూ. 60 నుంచి రూ.70 పలుకుతోంది. కేంద్రం ఉల్లి ఎగుమతి పై సుంకం ఎత్తివేయడంతో ధరలు భారీగా పెరిగాయి. అయితే సామాన్యులపై భారాన్ని తగ్గించడానికి కేంద్రం బఫర్ స్టాక్‌ను రిలీజ్ చేసింది. అలాగే నాఫేడ్ ద్వారా రూ.35 కిలో ఉల్లిని విక్రయిస్తోంది. ఇక వెల్లుల్లి ధర కూడా భారీగానే పెరిగింది. మంచి క్వాలిటీ ఉన్న వెల్లుల్లి కిలో రూ. 500 పలుకుతోంది. డిమాండ్ సరిపడ సంఘరా లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. రెండు, మూడు నెలల వరకు ఇవే ధరలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఇక మిగతా కూరగాయల ధరలు కూడా భారీగానే ఉన్నాయి. ఇక స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.300 లకు పెరిగింది. కోడి గుడ్ల ధరలు కూడా పెరిగాయి. గుడ్డ ఒక్కొటి రూ.6 పలుకుతున్నాయి. ఇది చాలదు అన్నట్లు వంట నూనె ధరలు కూడా పెరిగాయి. దీంతో సామాన్యులు బతుకలేని పరిస్థితి ఏర్పడింది.

# దోషులకు ఉరిశిక్ష విధించాలి

**కోల్‌కతా,అక్టోబరు 6 :** కుల్తాలీ బాలిక హత్యాచారం కేసును పోక్సో చట్టం కింద నమోదు చేయాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోలీసులను ఆదేశించారు. ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడారు.ఈ కేసులో దోషులకు మూడు నెలల్లో ఉరిశిక్ష విధించాలని పోలీసులను కోరారు. శనివారం దక్షిణ 24 పరగణాల జిల్లా కుల్తాలీలోని ఓ కాలువలో పదేళ్ల బాలిక శవమై కనిపించిన విషయం తెలిసిందే.'నేరానికి రంగు, కులం, మతం లేదు. పోక్సో చట్టం కింద కుల్తాలీ కేసు నమోదు చేసి మూడు నెలల్లోగా దోషులకు ఉరిశిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరుతున్నా. ఏదైనా నేరం నేరమే. దానికి మతం లేదా కులం లేదు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అత్యాచారం కేసుల్లో దర్యాప్తు జరుగుతున్న సమయంలో మీడియా విచారణ చేయటం ఆపివేయాలి' అని అన్నారు.మరోవైపు.. బాలిక హత్యాచారంపై ఆదివారం దక్షిణ 24 పరగణాలలో నిరసనలు చెలరేగాయి. బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని బీజేపీ నిరసనలకు దిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, అగ్నిమిత్ర పాల్ నిరసనల్లో పాల్గొన్నారు.ఈ కేసుకు సంబంధించి ఓ అనుమానితుడిని పశ్చిమ బెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నామని పోలిసులు తెలిపారు. సౌత్ 24 పరగణాల పోలీసు సూపరింటెండెంట్ పలాష్ చంద్ర ధాలీ మీడియాతో మాట్లాడారు. "బాలిక ట్యూషన్ నుంచి తిరిగి వస్తుండగా సాయంత్రం తప్పిపోయింది. రాత్రి 8 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. శనివారం(నిన్న) విచారణ ప్రారంభించాం. విచారణ తర్వాత ఈ రోజు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాం. బాలికను తానే హత్య చేశానని నిందితుడు చెప్పాడు. ప్రభుత్వం ఇటువంటి కేసులపై చాలా సీరియస్‌గా ఉంది. ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోంది" అని తెలిపారు.అయితే... ఈ కేసులో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని బాలిక అత్త ఆరోపణలు చేశారు. బాధితురాలి శరీరంపై తీవ్రమైన గాయాలు ఉన్నాయని, అవయవాలు విరిగిపోయాయని అన్నారామె. నిందితులకు శిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎస్‌బీఐలో భారీ నియామకాలు..




**ఢిల్లీ,అక్టోబరు 6 :** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ స్థాయిలో నియామకాలకు సిద్ధమవుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 10 వేల మందిని కొత్తగా నియమించుకోనున్నట్లు వెల్లడించింది. సాధారణ బ్యాంకింగ్ అవసరాలను తీర్చడం తోపాటు సాంకేతికంగా మరింత బలోపేతమయ్యేందుకు వీటిని చేపట్టనున్నట్లు సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఆర్థిక ఏడాదిలో కొత్తగా 600 శాఖలను తెరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు."సాధారణ బ్యాంకింగ్‌తోపాటు సాంకేతిక పరంగా మా సిబ్బందిని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రవేశ స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు వివిధ విభాగాల్లో 1500 మంది సాంకేతిక నిపుణుల నియామకాలను ఇటీవలే చేపట్టాం. ఇందులో డేటా సైంటిస్టులు, డేటా ఆర్కిటెక్టులు, నెట్‌వర్క్ ఆపరేటర్లు.. ఇలా కొన్ని ప్రత్యేక విభాగాలు ఉన్నాయి. సాంకేతికంగా వివిధ రకాల ఉద్యోగాల కోసం వారిని వినియోగించుకుంటున్నాం. ప్రస్తుతం 8 నుంచి 10వేల ఉద్యోగుల వరకు అవసరం ఉంది" అని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు.మార్చి 2024 నాటికి సంస్థలో పనిచేసే సిబ్బంది సంఖ్య 2,32,296 మంది ఉన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఎస్‌బీఐ చీఫ్ వెల్లడించారు.

# భారత్ చేరుకున్న మహ్మద్ ముయిజ్జు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ముంబై, బెంగళూరులో జరిగే పలు వాణిజ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# మూసీ బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి అన్నారు.హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్ని ర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్లదుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు."నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?" అని సీఎం ప్రశ్నించారు.

# ఎక్కడ తాళం అక్కడే..
# ఎక్కడ భజన అక్కడే..?

కార్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు రద్దు చేయమని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించినా కృష్ణాజిల్లా విద్యాశాఖ బేఖాతరు..!

ప్రభుత్వాలు మారినా డిప్యూటేషన్ల పై పనిచేసే ఉపాధ్యాయుల తీరుతెన్నులు మారడం లేదు.

ఏ ప్రభుత్వం ఉంటే మాకేమిటి? మా పనులు చక్కబడతున్నాయి అనే ధీమాతో ఇప్పటికీ డిప్యూటేషన్ల సాకుతో డి. ఈ. ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు.



**మచిలీపట్నం అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక) :** ముత్యాలముగ్గు సినిమాలో రావు గోపాలరావు ని ఎవరైనా పొగిడినప్పుడు వంది మాగదులు తాళం వేస్తూ భజన చేస్తారు. అలా భజన చేస్తూ ఏ ప్రభుత్వం ఉంటే మాకేమిటి? మా పనులు చక్కగా అవుతాయి అన్న చందంగా ధీమాగా ఉంటున్నారు. డిప్యూటేషన్ల పై పనిచేసే కొంతమంది ఉపాధ్యాయుల పనితీరు విస్మయానికి గురిచేస్తోంది. ఆ గట్టునున్న, ఈ గట్టునున్న మాకొక్కటే అన్న రీతిలో వారి పనులు సునాయాసంగా చక్కబెట్టుకుంటున్నారు.ప్రభుత్వం మారినా సరే, ఏ ప్రభుత్వం ఉన్నా మా ఆటలు చెల్లుతాయని కొంతమంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ల సాకుతో ఇప్పటికీ డీఈఓ కార్యాలయంలో పనిచేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. వీరు కూడా చోటా,మోటా, నాయకుల్ని ప్రసన్నం చేసుకుంటూ, ఎక్కడ తాళం అక్కడ! ఎక్కడ భజన అక్కడే ! చేస్తూ వారి స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. వారి పనులు సునాయాసంగా చక్కబెట్టుకుంటున్నారు.ఎంపీయుపి పాఠశాల పల్లె తాళ్లపాలెంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, అలాగే కలిదిండి మండలంలో ఎంపీయుపి పాఠశాల పెదపుట్లపూడిలో ఎస్ జి టి గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు డీఈఓ కార్యాలయంలో డిప్యూటేషన్ పేరుతో చాలా ఏళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నారు. జీతం అక్కడ! పని ఇక్కడ! అన్న చందం గా వారి తీరు ఉందనుకుంటున్నారు.ప్రభుత్వం మారినా, కూటమి ప్రభుత్వం ఏర్పడినా, డిప్యూటేషన్ల పై పనిచేస్తున్న ఆయా ఉపాధ్యాయుల తీరు ఏ మాత్రం మారలేదు. ఎక్కడ తాళం అక్కడే! ఎక్కడ భజన అక్కడే! అన్న చందంగా చోటా,మోటా నాయకుల్ని ప్రసన్నం చేసుకుని తమ పనుల్ని చక్కబెట్టడంలో సిద్ద హస్తులుగా పేరు పొందారు. రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ నుండి ఉపాధ్యాయులకు ఏ విధమైన డెప్యూటేషన్లు వేయవద్దని ఉత్తర్వులు వచ్చినప్పటికీ, జిల్లా మంత్రిని మభ్యపెట్టి చోటా, మోటా నాయకుల ద్వారా ఆ ఉపాధ్యాయులు తమ పనులు చక్కగా తీర్చి దిద్దుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.డిప్యూటేషన్ల పై కొనసాగుతున్న ఉపాధ్యాయులు పాఠశాల మొహమే చూడకుండా ఏ ప్రభుత్వం ఉన్నా మాకేమిటి? మా పనులు సునాయాసంగా అవుతాయి అనే ధీమాతో వ్యవహరించడం అనేక విమర్శలకు తావిస్తోంది. కొంతమంది కూటమి నాయకులే మంత్రిని ప్రలోభపరిచి లేనిపోని మాటలతో మభ్యపెట్టి ఆ ఉపాధ్యాయులకు రక్షణ కవచాన్ని ఏర్పరిచారు. తమ హవాతో తమ స్థానాలు పదిలపరుచుకొన్న సదరు ఉపాధ్యాయులు తిరిగి డీఈఓ కార్యాలయంలోనే కొనసాగడం విడ్డూరం.గత ప్రభుత్వ ఉన్నప్పుడు ఇదే భజన చేసి అప్పటి నాయకుల్ని ప్రసన్నం చేసుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పాగా వేయడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం





ఏర్పడినా చోటా, మోటా, నాయకుల ద్వారా అదే భజన అలాగే కొనసాగిస్తూ పరపతి లో మాకు ఎవరూ తీసిపోరు అన్న చందంగా వారి స్థానాలు సుస్థిరం చేసుకుంటున్నారని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.కృష్ణాజిల్లా డిఇఓ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా డిప్యూటేషన్ల పై పనిచేసే ఉపాధ్యాయులను తిరిగి వారు పని చేస్తున్న పాఠశాలలకు పంపించాలనే గట్టి పట్టుదలతో, సంకల్పంలో ఉన్నట్టు తెలిసింది. కానీ సెప్టెంబర్ నెలలో సదరు ఉపాధ్యాయులు తిరిగి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొనసాగేలా సిఫార్సు లేఖ తెచ్చుకున్నట్లుగా తెలుస్తోంది. సదరు సిఫార్సు లేఖ మేరకు డిప్యూటేషన్ల పై కొనసాగుతున్న ఆ ఇద్దరు ఉపాధ్యాయులను తిరిగి డీఈఓ కార్యాలయంలోనే కొనసాగే లాగా సెప్టెంబర్ 3 వ వారంలో డీఈఓ కార్యాలయ ఆమోదముద్ర వేసుకుని కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది.ఇది ఇలా ఉంటే ఫారిన్ సర్వీస్ పేరుతో 20 సంవత్సరాలకు పైగా డీఈవో కార్యాలయంలో ఇప్పటికీ ఏ ఎస్ఓ గా ఒక ఉపాధ్యాయుడు కొనసాగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. డీఈవోలు మారుతున్నారు కానీ, ఏఎస్ఓ స్థానం మాత్రం సుస్థిరంగా కార్యాలయంలోనే..!అలాగే ఇటీవల ఒక డ్రిల్ ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లకుండా ఓ.డి. పై కొనసాగడం పట్ల పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కి ఫిర్యాదులు అందినట్లుగా తెలుస్తోంది. మోటూరు పాఠశాలలో సెక్రటరీ స్థాయిలో ఒకరు ఓ.డి. పై కొనసాగుతుండగా, అసిస్టెంట్ సెక్రటరీ స్థాయి పోస్ట్ సృష్టించి ఆ ఉపాధ్యాయుడిని కూడా ఓ.డి. పై కొనసాగించడంలో గల చిదంబర రహస్యం ఏమిటో? ఎవరికీ అంతుపట్టడం లేదు. క్రీడలకి సెక్రటరీ స్థాయి అధికారి ఒకరు సరిపోతారు. అసలుకు, కొసరులాగా వీరికి ఓడి ఎవరు ఇచ్చారు? అనే ప్రశ్న ఉపాధ్యాయుల మదిలో తొలుస్తోంది.డిప్యూటేషన్ల పై డీఈఓ కార్యాలయంలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవాలని, మరొకరు చంటి పిల్లలను సాకాలి అనే సాకుతో మంత్రి వద్ద సిఫార్సు లేఖ తెచ్చుకున్నట్లుగా తెలుస్తోంది. విద్యాశాఖ మంత్రి లోకేష్ మాత్రం ఏ విధమైన డిప్యూటేషన్లు లేకుండా ఉపాధ్యాయులు పాఠశాలలకే పరిమితం కావాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలనే సంకల్పంతో లోకేష్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఆ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఏ విధమైన డిప్యూటేషన్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత డీఈవో లకు ఆదేశాలు జారీ




సునాయాసంగా జరిగిపోతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో మారు మూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాకూ తల్లిదండ్రులు ఉన్నారు. మాకూ చిన్న పిల్లలు ఉన్నారు. అంతు లేని బాధ్యతలు మా భుజ స్కంధాల పై ఉన్నాయి. మేము సంసార సాగరాన్ని ఈదుతున్నాము. మేము మారుమూల ప్రాంతాల్లో పనిచేయడం లేదా? మరి మా సంగతి ఏమిటి? అని ప్రశ్నించడం కూడా జరుగుతోంది.నిజమే కదా మరి. పరపతి ఉన్నవారికి ఒకలాగా, లేనివారికి మరోలాగా అన్న చందంగా విద్యాశాఖ తీరు మారింది అని అనుకుంటున్నారు.ఇప్పటికైనా డీఈఓ కార్యాలయంలో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీస్ పేరుతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యాశాఖ బడిబాట పట్టిస్తుందని ఆశిద్దాం. ఆ మేరకు కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పై సమగ్ర దృష్టి పెట్టి సమూల ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తుందని పాఠశాలల దశ, దిశ మారుస్తుందని అనుకుందాం..!

## నందనవనములో మొక్కలు నాటిన గ్రీన్ క్లబ్






**అనకాపల్లి ,అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం నందనవనం (నూకాంబిక నగర్ రోడ్డు) కర్రి వారి వీధిలో నందనవను అధ్యక్షులు మురళి కాలనీవాసుల పర్యవేక్షణ లో జామ, పనస,వేప, కానుగ,వాటర్ యాపిల్,కదంబ, అశోక, మారేడు,ఉసిరి,బాదం మొదలగు 81 మొక్కలు గ్రీన్ క్లబ్ అన్నమా చార్య వాగ్గేయ వరదాయని బృందం నందనవనం కాలనీ వాసులందరూ మొక్కలను నాటడం అయినది. అనంతం౦ం గ్రీన్ క్లబ్ సంస్థ ముఖ్య అతిథి కాండ్రేగుల నూక అప్పారావు జరిగినది. ఇంత మంచి కార్యక్రమం నందనవనంలో చేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల పణి భూషణ శ్రీధర్ మాస్టర్ గారిని కాలనీ వాసులందరూ సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో నందనవనం అధ్యక్షులు ఉపాధ్యక్షులు పోలమరశెట్టి వెంకట్ కార్యదర్శి కర్రి పూర్ణచంద్రరావు సహాయ కార్యదర్శి కోయిలాడ విన య్ కుమార్ కోశాధికారి కాండ్రేగుల శివాజీ విల్లూ రి రాఘ వ గణేష్ బుద్ధ జయబాబు కోరిబిల్లి నూకరాజు కోరిబిల్లి నరసిం గరావు జగన్నాథరావు కర్రి సురేష్ కొణతాల మోహనరావు పోలమ రశెట్టి యుగంధర్ భీమరశెట్టి నరేష్ కాండ్రేగుల వాసు ముఖ్య సలహాదారులు కాండ్రేగుల భాస్కరరావు బొడ్డేడ కాశి కాండ్రేగుల జనార్ధన్ మరియు కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

## సెర వేగంతో తారు రోడ్డు నిర్మాణ పనులు

**అనకాపల్లి ,అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** 84 వ వార్డులో సుంకర మెట్టు జంక్షన్ నుండి విశాఖపట్నం వెళ్లే రహదారిలో పెట్రోల్ బంకు వద్ద రహదారికి రోడ్డు విస్తరణలో బంకు యజ మాను నుండి తీసుకున్న భూమికి టీడీఆర్ లు ఇవ్వకపోవడంతో రహదారి నిర్మాణాన్ని ఆపివేసిన దానిపై ఇటీవల శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జోక్యం చేసుకొని భూమి యజమానులతో మాట్లాడి జీవీఎంసీ నుండి టి డి ఆర్ లు ఇచ్చే బాధ్యతను మీకు న్యాయం చేస్తానని చెప్పిన దానిపై స్థలం యజమానులు రోడ్డు నిర్మాణానికి అంగీకరించారని తారురోడ్డు నిర్మాణాలను దగ్గర ఉండి 84 వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు పరిశీలన చేస్తున్నామని తెలిపారు. ఎంతోకాలంగా రోడ్డు నిర్మాణం పనులు ఆగిపోవడంతో రెండు పర్లాంగులు రోడ్డు నుండి వెళ్లడానికి ప్రయాణికులు చాలా ఇబ్బందులు



పడ్డారని ప్రమాదాలు కూడా జరిగాయని ఎట్టకేలకు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సమస్యను పరిష్కరించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలబాబు తెలియజేశారు.

### అసలైన నిందితులను అరెస్టు చేసే వరకు
## దీక్షను విరమించం
### – వివిధ ప్రజా సంఘాలు మద్దతు



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 6(ఆంధ్ర పత్రిక)** గ్రామంలో జరిగిన ఘటనకు ముఖ్య ప్రాత్ర పోషించిన అసలైన నిందితులను అరెస్టు చేసే వరకు దీక్షను విరమించే ప్రశక్తి లేదని బాధితురాలు హరిజన గోవిందమ్మ పేర్కొన్నారు. ఆదివారం సోమప్ప సర్కిల్ జరిగిన ఘటనపై దీక్షా శిబిరం వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తో ఏర్పాటు చేయడం జరిగింది. దీక్ష శిబిరాన్ని సందర్శించిన టౌన్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సుదర్శన్ రెడ్డి. కోస్గి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మంజునాద్. మంత్రాలయం సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రామంజులు. పెద్దకడుబూరు ఎస్సైఐ నిరంజన్ రెడ్డి లు బాదితరాలు హరిజన గోవిందమ్మ. ప్రజా సంఘాల నాయకులను దీక్ష విరమింప చేయాలని కోరారు. నన్ను



వివస్త్రను చేసి అవమానించిన గ్రామ పెత్తందారులను అరెస్టు చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. బాదితరాలుకు నాకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ మంచాల లక్ష్మీనారాయణ, బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్, జిల్లా కార్యదర్శి ప్రసన్న,సమతా సైనిక్ దల్ నాయకులు రంగయ్య, మాల మహానాడు నాయకులు నరసన్న, నందవరం నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ, ఎమ్మిగనూరు జేఏసీ నాయకులు పందికొన ఈరన్న తేల్చి చేప్పేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునే ఘటన కల్లుకుంట గ్రామంలో చవి చూసిన ఆడబిడ్డ నాకు న్యాయం చేయండి అంటూ రోడ్డుపై ఆందోళన బాట పట్టారు. మహిళా కంట తడి పెట్టిన పోలీసు యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా అసలైన నిందితులను ఎఫ్ఐఆర్ లో నమోదు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాదితరాలుగోవిందమ్మకు మద్దతుగా అవసరమైతే 1000 రోజులైనా దీక్షను ఇలాగే కొనసాగిస్తామని ముక్తకంఠంతో తెలియజేశారు, ఇటువంటి ఘోరమైన ఘటనలు మరొక్క దళిత మహిళకు జరగకూడదన్నారు. తక్షణమే ఎస్పీ, కలెక్టర్ ఘటనను విచారణ జరిపి నిందితులను రిమాండ్ కు తరలించి బాధితురాలకు న్యాయం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



**సంతమాగులూరు అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** మండలంలోని గ్రంధాలయము శాఖ నందు చదవటం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సందర్భంగా చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని ఆ శాఖ గ్రంథ పాలకులు విజయ్ భాస్కర్ రెడ్డి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవటం ఇష్టంగా మార్చుకోవాలని, గ్రంథాలయాలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పదిమంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తలతో మెలగాలి



**బాపట్ల అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక) :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని బాపట్ల రూరల్ సీఐ గంగాధర్ అన్నారు. ఆదివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కారణాలతో రౌడీషీటర్లుగా ఉన్నవారు సత్ప్రవర్తలతో మెలిగి తమపై ఉన్న రౌడీషీట్ను తొలగించేలా ప్రవర్తించాలన్నారు. అయినప్పటికీ నేరాలకు, గొడవలకు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపట్ల పోలీసులు, చట్టాలు కఠినంగా వ్యవహరిస్తాయన్నారు.

# ఈనెల 7 లోపు ఈ కేవైసీ చేయించాలి



**బల్లికురవ అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** బల్లికురవ మండలంలోని రైతులు అందరూ కూడా పంట నమోదు తప్పనిసరిగా ఈ కేవైసీ ఈనెల 7లోపు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని కుమారి ఆదివారం తెలిపారు. పంట నమోదు చేయించుకున్న రైతులకు పంటల బీమా, కనీస మద్దతు ధర, సున్న వడ్డీ పంట రుణాలు మొదలగు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని కుమారి తెలిపారు. ఈ కేవైసీ కానీ రైతుల వెంటనే రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలన్నారు. వారిపట్ల పోలీసులు, చట్టాలు కఠినంగా వ్యవహరిస్తాయన్నారు.

# అందరు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి: తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు అక్టోబర్ 06 (ఆంధ్రపత్రిక)** ఆదివారం పాత గుంటూరులోని యాదవ హై స్కూల్ లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నిత్యం వ్యాయామాన్ని అలవాటు చేసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. డాక్టర్లు వైద్యాన్ని వాణిజ్య కోణంలో కాకుండా సేవ రూపంలో చూడాలని పేదవాడికి మారుగైన వైద్యం అందించి అండగా నిలవాలని సూచించారు. ఇలాగే ప్రైవేట్ ఆసుపత్రులు తమ వంతుగా ముందుకొచ్చి పేదలకు ఉచిత వైద్య సేవలు నిర్వహించడం ద్వారా ప్రజలలో అవగాహన కలిగి ఆరోగ్యాన్ని తగిన జాగ్రత్తలు తీసుకుంటారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు రమేష్ హాస్పిటల్స్ ను స్ఫూర్తిగా తీసుకొని మరింత మందికి సేవ పడాలని తెలిపారు. ప్రజల వద్దకే వచ్చి అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ఈ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించిన మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మరియు ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపాటి శ్రీనివాస్, వడ్లమూడి శివయ్య, కార్పొరేటర్ అశోక్, మీరావలి, జాగర్లమూడి శ్రీనివాస్,అల్లం బాజీ, జనసేన నాయకుడు శేఖర్, సాంబశివరావు, పఠాన్ జమీర్, కోటా పిచ్చిరెడ్డి, గాలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై దొంగతనం చేసే 4గురు వ్యక్తులు అరెస్ట్, ఒకరు పరారీ

## 4,13,000/- విలువ చేసే ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్స్, నగదు స్వాధీనం



**వేటపాలెం, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక):** దారి కాసి ప్రయాణికులను బెదిరించి దొంగతనం చేసే గ్రూపులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు, ఒకరు పరారీలో ఉన్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీడీవో జగదీష్ నాయక్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30న మద్దిరాలపాడు గ్రామానికి చెందిన పెదపూడి షాలెం రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని, ఫిర్యాదు దారుని వద్ద నుండి అర్ధరాత్రి కడవకుదురు రైల్వే గేట్ సమీపంలో బెదిరించి అతని ప్లాటినా బైక్ ను, మొబైల్ ఫోను దొంగిలించుకొని పోవడం జరిగింది అన్నారు. కేసును ఛేధించడంలో చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తన సిబ్బందితో గాలింపులో భాగంగా అక్టోబర్ 5న బైపాస్ రోడ్డు లోని గాయత్రి బిర్యాని పాయింట్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించగా, ఈ పాత నేరస్తులే ముద్దాయిలుగా నిర్ధారించడం జరిగింది అన్నారు. వీరిలో ఏ1 షేక్ మదర్ పై 29 కేసులు, ఏ2 దేవరకొండ మదన్ సాయి పై 2 కేసులు, ఏ3 చేగుడి ఆనంద్ బాబు పై 11 కేసులు, ఏ4 శీలం వంశీకృష్ణ పై 2 కేసులు, పరారీలో ఉన్న ఏ5 సైదా పై 15 కేసులు ఉన్నాయని ఇదివరకే వీరు జైలుకు వెళ్లి వచ్చిన వారన్నారు. వీరి వద్ద నుంచి 5 బైకులను, 22 మొబైల్ ఫోన్లను, ఒక ట్యాబ్ ను, 5800 నగదు తో కలిపి మొత్తం 4,13,000/- విలువ చేసే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ రైడ్ లో పోలీసు సిబ్బంది షేక్ బాజిత్, బి అచ్చయ్య, జి ప్రసాద్, ఎం బలరామయ్య, పి శ్రీనివాసరావు, జి దయానంద, ఆర్ శివకుమార్, వి సాయి కృష్ణ లు పాల్గొన్నారు.

# ఆరోగ్యహక్కును కాపాడటం మా బాధ్యత:డాక్టర్ గొట్టిపాటి





**దర్శి, అక్టోబర్ 06(ఆంధ్రపత్రిక):** మన మంచి ప్రభుత్వం – మన ప్రభుత్వంలో భాగంగా ప్రజల ఆరోగ్య హక్కును కాపాడేందుకు మేము చిత్తశుద్ధితో పనిచేసేందుకు సిద్ధం అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి ప్రజల మేలుకు ఉపకరించే అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లడమే తన లక్ష్యం అని చెప్పారు. ఆదివారం ముందుగా మండల కేంద్రమైన దొనకొండలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి %=జవీ% స్కూల్ లో ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు ప్రారంభించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఏమన్నారంటే...

మన కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మన ప్రియతమ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు, యువతకు భవిత మనందరి స్ఫూర్తి ప్రదాత విద్యా శాఖ మాత్యులు లోకేష్ బాబు గారు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల జేజేలు అందుకుంటున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధిని చిన్నాభిన్నం చేశారు. అన్ని రంగాలనూ నాశనం చేసి అభివృద్ధి లేని రాష్ట్రంగా మార్చారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా పిలుచుకునే ఆంధ్రాను అప్పుల రాష్ట్రంగా మార్చడవే గాకుండా వైసీపీ నేతల పైశాచికత్వంతో విధ్వంసాన్ని సృష్టించారు. పాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న మన ప్రియతమ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర సంక్షోభంలో సైతం ప్రజా సంక్షేమాన్ని చేసి చూపిస్తున్న మహా నాయకుడుగా చెప్పవచ్చు. వారి స్ఫూర్తితో మనం దర్శి నియోజకవర్గంలో కూడా ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఆరోగ్యం మౌలిక సదుపాయాల కల్పన విద్యా, ఉద్యోగం వంటి వసతుల కల్పనకు నా ప్రయాణం సాగుతుంది. మీ అందరూ చూస్తున్నారు మనది అభివృద్ధి మార్గం కులాలు, మతాల పేరుతో వర్గాల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకునే రాజకీయ నాయకులను ఇప్పటివరకు మీరు చూశారు. అందుకు భిన్నంగా దర్శి ప్రాంతంలో అభివృద్ధి మార్గంగా ముందుకు వెళుతున్నాము. ఇందులో భాగంగానే ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సహకారంతో మెడికల్ క్యాంపు లను నిర్వహిస్తున్నాము.

ఇచ్చిన మాట ప్రకారం 5000 మందికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశాము. ప్రజల ఆరోగ్య భద్రత కొనసాగింపులో భాగంగానే శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ప్రకాశం అంధత్వ నివారణ శాఖ సౌజన్యంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని దొనకొండలో చేపట్టాము. ఈ కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో ప్రతినెల చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు ప్రతి మనిషి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు మన కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో విరాజిల్లేందుకు మా ప్రయత్నం మేము కొనసాగిస్తూనే ఉంటాం. మన జిల్లాకు చెందిన పెద్దలు మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి గారు, విద్యుత్తు శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ గారు, గౌరవనీయులు ఎంపీ గారైన మాగుంట శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో దర్శి ప్రాంతాన్ని వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతానని మాట ఇస్తున్నాను. దర్శి ప్రాంతంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటు పడతానని మీ అందరికీ మరోసారి మాట ఇస్తున్నాను.

–ప్రజా విశ్వాసం కోల్పోయినా వైసీపీ నేతల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ శ్రేణులు అక్కసు వెళ్ళగక్కుతున్నారు

టిడిపి డాక్టర్ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మిలి

నిన్న మనం ఒంగోలులో వైసీపీ సభలో చూశాం బ్లూ బుక్ అంటూ నాయకులను అధికారులు బెదిరించేందుకు చూస్తున్నారు. వైసీపీ మనుగడ ప్రశ్నార్థకం అవ్వడంతో ఉనికి కోసం ఈ పాట్లు పడుతున్నారు నాలుగు నెలలు అధికారం లేకపోతేనే ఉండలేక పోతున్నట్టున్నారు. బెదిరింపులు, దౌర్జన్యాలు విధ్వంశాలకు అలవాటైన వైసీపీ నేతలు సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వాన్ని చూసి తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. మాది ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం అభివృద్ధి మా నినాదం. ఐదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించిన వైసీపీ నేతలకు రాష్ట్రంలో తిరిగే హక్కు లేదు, మాట్లాడే హక్కు లేదు. గత ఐదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయేలా వినాశనానికి పూనుకున్నారు. మన ప్రభుత్వం సంక్షోభాన్ని తట్టుకొని అభివృద్ధివైపు అడుగులు వేస్తూ ప్రజల నుండి మన్ననలను పొందుతుంటే ఓర్వలేక వారి పార్టీని మూత వేసుకోవాల్సి వస్తుందని క్యాడర్ను కాపాడుకునే ప్రయత్నంలో ఇలాంటి చిన్న చిన్న సభలు పెట్టి అవాకులు చవాకులు పేలుతున్నారు. ఇకనైనా అభివృద్ధికి సహకరించండి, అభివృద్ధి వైపు పయనించండి కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని టిడిపి – జనసేన – బిజెపి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన యుటిఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు



**గుంటూరు : అక్టోబర్ 06 (ఆంధ్రపత్రిక)** ఆంధ్రప్రదేశ్ ఐక్యపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలలో లో భాగంగా అక్టోబర్ 4, 5 ,6 తేదీల్లో గుంటూరు పట్టణంలో రాష్ట్రస్థాయి క్రీడల ఉత్సవాలు జరిగాయి ముగింపు పిచ్చుకలగుంట క్రికెట్ గ్రౌండ్లో నిర్వహించడం జరిగిందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యన్. వెంకటేశ్వర్లు, కే ఎస్ ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రికెట్లో 24 జిల్లాల నుంచి టీమ్స్ వచ్చాయని, ఫైనల్ కొచ్చిన శ్రీకాకుళం, ఏలూరు జిల్లాలు పోటా పోటీన పాల్గొన్నాయని చివరిలో ఏలూరు ఓవరాల్ ఛాంపియన్షిప్ల సాధించి ఫైనల్ లో విజేతగా నిలిచిందని వారిని అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు హాజరై ఉపాధ్యాయులు అద్భుతంగా నిజమైన క్రీడాకారుల్లాగా ఆడ్డారని వారందరికీ అభినందన తెలియజేస్తూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా యూటీఎఫ్ విజయంలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ నాయకులు పరమహంస, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె సురేష్ కుమార్ ఏఎన్ కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శిలు శ్రీ లక్ష్మీ రాజా, జి వి.రమణ, ఎస్. కిశోర్ కుమార్ గుంటూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి ఆదిలక్ష్మి, ఎం, కళాధర్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సేవ గుణం వాసవి మాతవరం

## శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు ఆతుకూరి సుబ్బారావు



**గుంటూరు, అక్టోబర్ 06(ఆంధ్రపత్రిక)** 32 సంవత్సరాల క్రితం వ్యవస్థాపక అధ్యక్షులు కోట సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి విద్య సమాజ హిత కార్యక్రమాల ద్వారా లక్ష రూపాయలు పేద మధ్యతరగతి ప్రజలకు అందించటం వాసవి మాత కటాక్షంగా భావిస్తున్నట్లు శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు ఆతుకూరి సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట గుంట గ్రౌండ్ ఫ్యాన్సీ మర్చంట్ కళ్యాణ మండపంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో 600 మంది పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, 50 మంది విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున 50 వేల రూపాయలు స్కాలర్షిప్లు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకట నరసింహారావు, చౌట ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చుండూరు దామోదరరావు, కార్యదర్శి కాకర్ల హనుమంతరావు, ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జుజ్జూరు శేష ప్రభాకరరావు, కార్యదర్శి రంగా రామకృష్ణ, కోశాధికారి అచ్యుత నిరంజన్, సేవా సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గల్లా మాధవి అధ్వర్యంలో మెగా జాబ్ మేళాకు బారి స్పందన

## అంచనాలకు మించి భారిగా తరలివచ్చిన నిరుద్యోగ యువత
## నిరుద్యోగ యువత కోసం ఎమ్మెల్యే గళ్ళ మాధవి చొరవ అభినందనీయం.





**గుంటూరు, అక్టోబర్ 06(ఆంధ్రపత్రిక)** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళ మాధవి అధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. అంచనాలకు మించి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నిరుద్యోగ యువత కోసం చొరవ తీసుకుని ఇంత పెద్దవేదికను ఎమ్మెల్యే గల్లా మాధవి ఏర్పాటు చేయటం అభినందనీయమని,నిరుద్యోగ యువత తల్లి,తండ్రులు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన టెక్ మహేంద్ర, అమర్ రాజా, ఈసిపిఎల్, యాక్సిస్ బ్యాంక్, టాటా, ముత్తూట్ ఫైనాన్స్, రిలయన్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్, హీరో, డైకిన్, ఎయిర్టెల్,స్విగ్గీ, ఫోన్ పే వంటి సంస్థలు 42 పైగా తరలివచ్చాయి. ఈ కంపెనీలు గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, శ్రీ సిటీ, చెన్నై, బెంగళూరు, తిరుపతి వంటి ప్రాంతాల్లో వీరికి ఉద్యోగాలను కల్పించనున్నాయి. 18000 నుంచి మొదలుకొని 40,000/- పైన జీతాలు చెల్లిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు మరియు పరిసర ప్రాంతాల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. హెచ్ఆర్ & కో వారి సహాయ సహకారాలతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశాము. సంస్థ ప్రతినిధులు అయిన కార్తీక్ మరియు హర్ష గారు 30 పైగా కంపెనీలను సమన్వయము చేసుకొని, ఈ జాబ్ మేళాకి తీసుకొని రావటం అభినందనీయం. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యువతను నిరుద్యోగ సమస్య నుండి బయటికి తీసుకుని రావటమే మా లక్ష్యమని, దీనికి ఇది తొలి అడుగుగా భావిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుండి ఈ మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందన్న సమాచారంతో దాదాపు 4వేల మంది ఇక్కడికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరో 2000 మంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మెగా జాబ్ మేళా జరుగుతుందన్న సమాచారంతో ఇతర సంస్థలు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చాయి. మొత్తం 42 కంపెనీ తీసుకురావడం జరిగింది. వారందరికీ కావలసిన సదుపాయాలు, ఖర్చు మొత్తం కూడా తామే భరిస్తున్నామని, యువత నుండి ఎటువంటి ఫీజు వసూలు చేయడం లేదని తెలిపారు. యువత ఎంతో ఉత్సాహంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. దాదాపు 2,000 మందికి ఉద్యోగాలు ఇప్పించాలని లక్ష్యం గా పెట్టుకున్నాము. అయితే లెక్కకు మించి యువత హాజరయ్యారు. దాదాపు 1200 మందికి ఆదివారమే ఆఫర్ లెటర్లు ఇస్తున్నాము. మిగతా 800 మందికి ఇతర ఇంటర్వ్యూలు ఉంటాయి. ఉద్యోగాలు పొందలేని వారందరికీ వచ్చే నెల కూడా మరోసారి జాబ్ మేళా నిర్వహించబోతున్నాము కనుక ఉద్యోగాలు రానివారు ఎవరు కూడా అధైర్య పడవద్దు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనే మా లక్ష్యమని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంను – నిరుద్యోగ రహిత నియోజకవర్గం చూడాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని, దీనికోసం ఇటువంటి మెగా జాబ్ మేళాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థులే విజ్ఞాన్స్ లారాకు బ్రాండ్ అంబాసిడర్స్

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్



**గుంటూరు, అక్టోబర్ 06 (ఆంధ్రపత్రిక)** విద్యార్థులే విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు బ్రాండ్ అంబాసిడర్స్ని విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్డే వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్మాబ్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థులందరూ జీవితంలోని ప్రతి క్షణాన్ని బాధ్యతతో ఆనందించాలన్నారు. అంతేకాకుండా ఫిజికల్ ఫిట్నెస్కు, యోగాకు ఎక్కువగా సమయాన్ని కేటాయించాలన్నారు. విద్య, ఉద్యోగం, ఆట, పాట ఎందులో టాపర్గా నిలవాలన్నా మంచి అలవాట్లు, చక్కని ప్రణాళిక ఎంతో కీలకమని, విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే వీటిని ప్రణాళికతో అమలు చేస్తే భవిష్యత్లో కోరుకున్న విభాగంలో రాణించడం సులువవుతుందన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ భవిష్యత్తు ప్రయత్నాలకు సంబంధించి మిమ్మల్ని మీరు సిద్ధంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నేర్చుకునే క్రమంలో ఉండటానికి ప్రయత్నించండి. ఎప్పటికప్పుడు మీరు మిమ్మల్ని అప్డేట్ చేసుకుంటూ ఉండండని తెలియజేశారు. రోజూ తరగతులకు హాజరై అసైన్మెంట్లు పూర్తిచేస్తే సరిపోదని, వాటితో పాటు ఆచరించాల్సిన అంశాలెన్నో ఉన్నాయన్నారు. వాటిని మన దినచర్యలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు నైపుణ్యంతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు కలిగిన విద్యా విధానం ఉండాలని తెలిపారు.

అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు ట్రోఫీలను అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో కళాశాల ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరిన్ని సేవ కార్యక్రమాలతో బ్రాహ్మణ సేవా సమితి అభివృద్ధి చెందాలి



**గుంటూరు : అక్టోబర్ 06(ఆంధ్రపత్రిక)** బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రులు సందర్భంగా దాతల సహకారంతో బ్రాహ్మణ స్త్రీలకు మరియు వేద పాఠశాలలలో చదువుతున్న వేద విద్యార్థులకు నూతన వస్త్రముల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు రంగావఝల లక్ష్మీపతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వావిలాల సత్యం పాల్గొన్నారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ బ్రాహ్మణులు స్వాతంత్ర ఉద్యమంలో ధన మాన ప్రాణములు ఫణముగా పెట్టి స్వాతంత్రం సంపాదించిరి ఇప్పుడు సేవాసమితి వారు బ్రాహ్మణుల ఉన్నతి కొరకు సేవలు చేయటం వృద్ధాశ్రమ నిర్వహణ, పేద బ్రాహ్మణ విద్యార్థుల కొరకు వసతి గృహము నిర్వహణ ఇలా చాలా కార్యక్రమాలు చేయడం ముదావహం. రాబోయే రోజులలో ఇంకా మరిన్ని సేవ కార్యక్రమాలతో బ్రాహ్మణ సేవా సమితి అభివృద్ధి చెందాలని తెలిపినారు. బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు దాతలను ఘనంగా సన్మానించిరి. కార్యక్రమ సమన్వయకర్త పాతూరి శ్రీనాథ్, కార్యదర్శి తుళ్లూరు ప్రకాష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆదిరాజు శ్రీధర్, గొల్లపూడి రామకృష్ణారావు, కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు జీవీఎల్ఎన్ సంజీవరావు, మతుకుమల్లి కోదండ రామారావు, పొత్తూరు మురళీమోహన్, మాదల వెంకటకృష్ణ, కటక రాజు సాయిబాబా శర్మ, బండారుపల్లి ప్రసాద్, సంబరాజు రవికుమార్, శ్రీమతి అవ్వారి మంగాదేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం...
# ఫోక్స్ కేసు నమోదు



**పుట్టపర్తి, అక్టోబర్ 5(ఆంధ్రపత్రిక):** ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు మహిళా పోలీస్ పుట్టపర్తి సబ్ డివిజన్ ఇంచార్జ్ డి.ఎస్.పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ...అమడగూరు మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక (12) పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేశామని తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ వివరాలు పరిశీలించగా,ఇదే మండలానికి చెందిన బాలికకు అన్న వరుస అయ్యే రాజశేఖర్ అనే వ్యక్తి ఏడాదిగా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని తేలిందని,ఇటీవల బాలిక మూడు నెలల గర్భవతి అయిందని తేలడంతో తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై రేప్,పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచునున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే బాలిక సంరక్షణ భవిష్యత్తు కోసం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి వి.రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కి బాలిక సంరక్షణ కోసం సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యస్ఐ వెంకటనారాయణ,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ మాత గా జీవ రాషులన్నింటిటికి అన్నప్రాసానం



**దేవరకొండ అక్టోబర్ 5 (ఆంధ్రపత్రిక)** శరన్న వరాత్రులలో భాగంగా మూడవరోజు సుంకులా పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంతో అన్నం పరబ్రహ్మ స్వరూపం. సాక్షాత్ అన్నపూర్ణాదేవి కటాక్షం. ఆ పరమాత్మే ఆదిభిక్షువుగా భిక్షను స్వీకరించినట్లుగా మనకు అనేక పురాణా గాధలు వెళ్ళివిస్తున్నాయి. దేవనకొండ మండల కేంద్రంలో రామస్వామీ దేవాలయంనందు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మరియు సుంకుల పరమేశ్వరి దేవాలయం నందుసుంకులమ్మ దేవికూడా అన్నపూర్ణ మాత విశేష అలంకాఆరాలతో భక్తులకు దివ్య దర్శనం లభించింది. సుంకుల పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారి పూజ అలంకారం కు తీర్థ నైవేద్యం లకు ఎర్రం శ్రీనివాసులుదాత ప్రధానం చేశారు. ఈయన దేవనకొండ గ్రామవాసి ఉద్యోగం రీత్యా నవోదయ విద్యాలయంనందువిధులు నిర్వహిస్తున్నారు. ఆయన వారి కుటుంబ సభ్యులు కలిసి అమ్మవారి సేవలో పాలు పంచుకున్నందుకు నా అదృష్టం గా భావిస్తున్నానని వారు తేలిపారు.

## వేడుకగా వెంకేశ్వరస్వామివారి కల్యాణోత్సవం



**బంగారుపాళ్యం-అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక)..** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం నలగాంపల్లె గ్రామ పంచాయతీ పి.డి.వి.కండిగ దేవరకొం పై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దసరా దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా నలగాంపల్లెకు చెందిన బుసా కోదండయ్య,వనమోహిని దంపతులు కుమార్తె బెంగళూరులో స్థిరపడిన మురళమ్మ,రవి దంపతులు భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక పూజలు జరిపి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం జరిపించారు. ఆలయ అర్చకులు భక్తులకు దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నదానం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్,గౌడ్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్,టిడిపి నాయకులు బుసా మాధవరావు గౌడ్, ప్రభాకర రావు గౌడ్,వేణుగోపాల్రావుగౌడ్. ఆలయ కార్యనిర్వాహకులు శివయ్య నాయుడు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్షరమాల సత్యం కోచింగ్ సెంటర్ శ్రీనివాసులను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



**హిందూపురం, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనుల్లో భాగంగా పలువురు దాతల సహాయ సహకారాలతో శరవేగంగా అభివృద్ధి పనులు కోనసాగుతున్న నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్లోరింగ్ ప్రెస్ క్లబ్ క్యాంటీన్ లేబర్ పనులకు సంబంధించిన పనులను దాదాపు లక్ష రూపాయలు వెచ్చించి మొత్తం పనులను పూర్తి చేయించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించిన సత్యం కోచింగ్ సెంటర్ దంపతులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు రాంప్రసాద్,ప్రకాష్ ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు దంపతులు జర్నలిస్టులు కలిసి తబీబా అనే మొక్కను నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దిన నిత్యం సమాజం కోసం పోరాడే జర్నలిస్టు సమాజంలో ఆదర్శంగా నిలిచే గొప్ప వ్యక్తిగా మేము గౌరవిస్తామని ప్రెస్ క్లబ్ అందరికీ ఉపయోగపడుతుందని కాబట్టి వ్యక్తిగతంగా తమ వంతు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా దళితుల
# అభ్యున్నతికి కృషి చేద్దాం
### కందుకూరు కెవిపియస్ పతాకావిష్కరణ సభలో వక్తల పిలుపు





**కర్నూలు అక్టోబర్ 5(ఆంధ్రపత్రిక):** తరతరాలుగా అణిచివేతకు గురై నేటికీ ఆర్థిక సమస్యలతోనే కొట్టుమిట్టాడుతున్న దళితుల అభ్యున్నతికై రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం డి.ఆనందబాబు. అన్నారు. వారు. శనివారం కోసిగి మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఏర్పాటుచేసిన కెవిపిఎస్ నూతన ఫోల్ కు ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల నీలి పతాకాన్ని ఆనంద్ బాబు ఎగరవేశారు. అంతకుముందు గ్రామంలోని బస్టాండ్ సెంటర్ నుండి గ్రామ వీధుల గుండా ఎస్సీ కాలనీ వరకు డప్పుల దరువులతో వందలాదిమంది కెవిపిఎస్ పతాకాలు చేబూని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎస్ఐ చర్చి ప్రక్కన కెవిపిఎస్ గ్రామ నాయకులు అయ్యన్న అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి.ఆనంద్ బాబు గ్రామ సర్పంచ్ తాయన్న వైసీపీ కోసిగి మండల నాయకులు బెట్టప్ప గౌడ్ టిడిపి నాయకులు బసవన్న గౌడ్ అయ్యన్న కెవిపిఎస్ మంత్రాలయం కౌతాళం కోసిగి మండల కార్యదర్శులు రామకోటి హనుమంతు గర్జి అంజి హెచ్ చిన్న మారయ్య రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ వ్యవసాయ కార్మిక సంఘం కోసిగి మండల కార్యదర్శి నాగేంద్ర పాల్గొనిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం హక్కుల తో పాటు పోరాడి సాధించుకున్న చట్టాలు జీవోలు ఎన్ని వచ్చినా దళితుల బతుకుల్లో పరిపూర్ణమైన మార్పు నేటికీ సాధ్యం కాలేదన్నారు. ఉద్యమ ఫలితంగా సాధించిన డప్పు చర్మకారుల పెన్షన్ లో సహితం రాజకీయ జోక్యం సరికాదన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా నేటికి నూటికి 90.శాతం మంది దళితులు ఆర్థిక హీనులుగానే జీవిస్తున్నారన్నారు .కెవిపిఎస్ గా పోరాడి ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించినా నిధుల కేటాయింపులోనూ కేటాయించిన నిధులను దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకే ఖర్చు చేయడం లోనూ లోపం కొనసాగుతోందన్నారు. దళితుల ఆర్థిక ప్రగతి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ కోసిగి మండల నాయకులు ముక్కురన్న ఆర్ హనుమంతు ఫిలిప్ జోజప్ప గ్రామ అధ్యక్ష కార్యదర్శులు జయన్న వసంత్ నాయకులు శంకరప్ప తిమ్మప్ప శాంతప్ప తోపాటు 250.మంది కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులను పూర్తిగా చెల్లించకుండానే ఎంఈఓ 2
# నాగేషప్పకు ప్రొసీడింగ్ కాఫీ ఆర్డర్స్

**ఎంఈఓ 2.నాగేషప్ప దుర్వినియోగం చేసిన నిధులు ఇవ్వకుండానే ప్రొసీడింగ్ ఆడార్ ఇచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి నిర్ణయాన్ని..... ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఈరేష్ ఖండించారు.....**




**కర్నూలు అక్టోబర్ 5(ఆంధ్రపత్రిక):** విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కోసిగి మండలం విద్యాశాఖ అధికారి గా (ఎంఈఓ) 2.నాగేషప్ప విధులు నిర్వర్తించారు ఆయనా వివిధ గ్రామాలలో నిర్వర్తించిన స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వీస్ (ఎస్ఈఏఎస్) నిధులు పూర్తిగా దుర్వినియోగం చేశారు. అలాగే విద్యార్థి పాఠ్యం పుస్తకాలు బ్యాగులు యూనిఫామ్ బూట్లు కిట్లు పాఠశాలలకు సరఫరా చేయడం కొరకు ట్రాన్స్ పోర్ట్ రవాణా సౌకర్యం కొరకు ప్రధానోపాధ్యాయులకు అందించాల్సిన ట్రావెల్స్ నిధులు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వీస్ (ఎస్ఈఏఎస్) నిధులు ఉపాధ్యాయులకు డిగ్రీ విద్యార్థులకు ఇవ్వకుండా నిధులు మొత్తం అవకతవకలు చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారి(డిఈఓ)గారే ఆయనను సస్పెండ్ చేశారు. అవకతవకలు చేసిన నిధులు పూర్తిగా రికవరీ చేసుకోని స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వీస్ (ఎస్ఈఏఎస్) హాజరైన విద్యార్థులకు ట్రాన్స్ పోర్ట్ వాహనాలు కొరకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఇవ్వకుండానే (డిఈఓ)గారు ఎంఈఓ 2.నాగేషప్ప ను చిప్పగిరి మండలానికి ఎంఈఓ 2.గా పోస్టింగ్ ఆర్డర్ ఇష్యూ చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు వారితో నిధులను పూర్తిగా రికవరీ చేసుకొని ట్రావెల్స్ నిధులు ఉపాధ్యాయులకు ఇప్పించేలా స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వీస్ (ఎస్ఈఏఎస్) నిధులు హాజరైన విద్యార్థులకు నిధులు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి నిర్ణయాన్ని నిరసిస్తూ (డిఈఓ) కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కోసిగి మండల కార్యదర్శి అంజి కోసిగి మండల ఉపాధ్యక్షుడు దివాకర్ ఆనంద్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణమ్మగా బోయకొండ గంగమ్మ
### -అధిక సంఖ్యలో పాల్గొన్న ఉభయదారులు





**చౌడేపల్లి,అక్టోబర్26(ఆంధ్రపత్రిక)** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ అన్నపూర్ణమ్మగా భక్తులకు దర్శనమిచ్చింది. ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అత్యంత వైభవముగా జరుగుచున్న, దసరా మహోత్సవము 2024 సందర్భముగా మూడవ రోజున అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా అలంకరించారు. విజయవాణి ప్రింటర్స్, చౌడేపల్లి నాగలక్ష్మి అపర్ణ, నవీన్, మదనపల్లి కడియాల అంజన్ కుమార్, చౌడేపల్లి శ్రీమతి ప్రగతి శ్రీ రామిరెడ్డి, మదనపల్లి అనురాధ మారుతి రెడ్డి, బెంగళూరు రేణుక నటరాజ్, ముళబాగల్ రాధిక దినేష్, అశోక బుక్ స్టాల్, పుంగనూరు కాంతమ్మ గంగిరెడ్డి, పుంగనూరు అలివేలమ్మ శ్రీ కృష్ణ మూర్తి, బెంగళూరు రజని మంజునాథ, గుట్ట కింద పల్లి వెంకట్రామణమ్మ నాగేశ్వర్ రావు, శ్రీ క్రిష్ణ ఎలెక్ట్రానిక్స్ & సర్వీస్ సెంటర్, చౌడేపల్లి లలితమ్మ రమణ, S.R. ఏజెన్సీస్, పుంగనూరు చిత్ర అరుల్, నిడిమ్ బో, రాణిపేట నిర్మల వెంకటేష్, బెంగళూరు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హొమము, చండీ హొమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు & కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

# ఘనంగా వడ్డే ఓబన్న వర్ధంతి...



**హిందూపురం, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ కంఠపురంలోని వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు సురేంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, వడ్డెర సంఘం అధ్యక్షులు రంగప్ప,ప్రసాద్, 9వ వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, పట్టణ అధ్యక్షుడు డి ఈ రమేష్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధులలో ఒకరైన వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా వారిని మనము స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. జాతీయ భావనలు అంత బలంగా లేకున్నా కాలంలో బ్రిటిష్ వారి దౌర్జన్యాలు పీక్కుమిరితున్న తరుణంలో దేశ స్వతంత్రం కోసం స్వేచ్ఛ కోసం రాయలసీమ రైతుల కోసం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్లోని రెనాడు ప్రాంతంలో ఒక నిప్పురవ్వలాగా పుట్టి మహా ఉద్యమంలో కీలక పాత్రధారి తొలి తరం స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడడారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు,వడ్డె కులస్తులు, బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, వెంకటేష్, నాగరాజు, దుర్గ నాని,మంజునాథ్, శివ, గోవిందా, గురుశంకర్, గంగాధర్, అమర్నాథ్, బాచి,ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో
# లలితత్రిపుర సుందరి అలంకరణంలో అమ్మవారు



**నందికొట్కూర్, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నాలుగవ రోజు లలిత త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, ఆదివారం శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దేవి శరన్న రాత్రులమహోత్సవములో భాగంగా అమ్మవారికి కలశ పూజ బాల గిడ్డయ్య, యోగేశ్వర గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారికి విశేష అభిషేకము, పంచామృతలతో, పంచ ద్రవములతో విశేష అభిషేకము, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వీర బొమ్మ నాగ సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు అల్వాల రామ్మూర్తి, సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, భీమిశెట్టి జయరామకృష్ణ, ఎల్ఐసి శ్రీనివాసులు, గ్రందె కృష్ణమూర్తి, మాకా లక్ష్మయ్య శెట్టి, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు వీర బొమ్మ శ్రీనివాసులు, బద్రశెట్టి ఈరన్న, పద్మ కుమార్, రాజ నాగేంద్రప్రసాద్, పార్థసారథి, మురళీధర్, కొండ రాజశేఖర్, సోమిశెట్టి చంద్రశేఖర్,వాసవి సేవాదళ్ , నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి కుమారి, ఈపూరు సుధారాణి, బద్రి శెట్టి వసంతలక్ష్మి, లక్ష్మీదేవమ్మ శశికళ సత్యవతి, లావణ్య, గీతా శ్రీ అనుపమ, అనురాధ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,అలాగే పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో లలిత త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, సుప్రభాత సేవ, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవస్థాన కమిటీ నాయకులు ఈపూర్ ఓంకారం, మాకా శేఖర్, చింతా వెంకట శేషయ్య, బైసాని సురేష్ లోకేశ్వరుడు,కమిటీ సభ్యులు పర్యవేక్షణలో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,

## 1634 అనాధ శవాలకు అంత్యక్రియలు చేసిన అమ్మఒడి ట్రస్ట్



**బంగారుపాళ్యం-అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక)..** చిత్తూరు జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 1634 అనాధ శవాలకు అమ్మఒడి ట్రస్టు వ్యవస్థాపకుడు పద్మనాభ నాయుడు తెలిపారు. అలాగే ఆదివారం చిత్తూరు నగరం తేనబండలో కూలి చేసుకుని జీవనం సాగిస్తున్న లలితమ్మ అనే వృద్ధురాలు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఆమెకు అంత్యక్రియలు చేయుటకు స్తోమత లేనందువలన స్థానికులు అమ్మఒడికి సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లిన అమ్మఒడి బృందం వారి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలోచెరుకూరి పద్మనాభ నాయుడు,మధుబాబు రెడ్డి (12 వ వార్డు కార్పొరేటర్,) ప్రభాకర్,పూల దనమ్మ,సదుం వాసు, గణేష్,హుస్సేన్,చండీ ప్రభా,కల్ నాయక్,మృతురాలి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరి అలంకరణలో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ



**బంగారుపాల్యం-అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక)..** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లలితా త్రిపుర సుందరి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉదయదారులుగా కరిడివారిపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ టి.లక్ష్మి,వేణుగోపాల్ రెడ్డి వ్యవహరించి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప, ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్,రాజేంద్ర నాయుడు, శివలింగయ్య,రామ్మూర్తి నాయుడు,సుబ్బానాయుడు వేణుగోపాల్ నాయుడు,శంకరయ్య,తులసి,మురళి, ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## రహదారుల నిర్మాణానికి భూమిపూజ



**హిందూపురం, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** హిందూపురం రూరల్ మండలంలోని బీరేపల్లి, మలుగూరు గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర ఆదివారం ప్రారంభించారు. రూ కోటి 40 లక్షలతో ఈ గ్రామాల్లో రహదారులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారులను గ్రామాల్లో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలకు రహదారులు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ మండల కన్వీనర్ అశ్వత్థ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడి అనితను కలిసిన మాదిరాజు లక్ష్మణ రాజు (పతిరాజు )



**చౌడేపల్లి,అక్టోబర్06(ఆంధ్రపత్రిక)** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిరాజు లక్ష్మణ రాజు ( పతి రాజు ) కలిశారు నియోజకవర్గ కేంద్రం పుంగనూరులో గల పరిపాలన భవనంలో ఇద్దరిని కలిసి పుష్పగుచ్ఛాల నుంచి ఘనంగా సన్మానించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా అవకాశమున్న మాదిరాజు లక్ష్మణ రాజు ( పతి రాజు ) ఇద్దరు మంత్రులతో కలవడంతో ప్రాధాన్యత సంచరించుకుంది.

# జగనన్నను మరిచిన వైకాపా శ్రేణులు

## పార్టీ మార్పుకు సంకేతమా?

**ఊపందుకున్న ఊహాగానాలు**

**ఫ్లెక్సీలో జగనన్న ఫోటో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజల్లో చర్చ**



**మంత్రాలయం అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక)** మంత్రాలయం మండల కేంద్రంలో ఫ్లెక్సీ పై పలు రకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. నవరాత్రి దసరా శుభాకాంక్షలతో రాఘవేంద్ర కూడలిలో వెలసిన ఫ్లెక్సీలో మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి ఫొటోలు లేకపోవడం గమనార్హం. ఫ్లెక్సీలో జగన్ ఫోటో కావాలనే వేయలేదని గుసగుసలు మొదలయ్యాయి. వరుసగా నాలుగు సార్లు మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యేగా వైకాపా నుండి బాలనాగిరెడ్డి గెలుపొందారు. మంత్రాలయం మండల కేంద్రంలో రాంపురం రెడ్డి సోదరులు జన్మదిన వేడుకలకు, పండుగలకు వారి ఫోటోలతో పాటు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫోటోలతో ఫ్లెక్సీలు వైసిపి నేతలు ఏర్పాటు చేసేవారు. అయితే ఈ సారి మాత్రం జగన్ ఫొటో లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. వైసిపి అభిమానులతో పాటు ఇతర పార్టీ నాయకులు,ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే తెదేపా వైపు మొగ్గు చూపుతున్నారని నియోజకవర్గంలో ప్రచారం జోరందుకుంది. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో, 11 సీట్లతో వైసిపి ప్రతిపక్షం హోదా లేకపోవడంతో వైసీపీలో తీవ్ర నిరాశ నెలకొంది. కొంతమంది వైసిపి నేతలు కూడా ఎమ్మెల్యే పార్టీ మారుతున్నట్లు లీకులు ఇస్తున్నారు. ఇటీవల కాలంలో వైఎస్ జగన్ తాడేపల్లిలో జిల్లాల వారీగా జరిగిన సమీక్ష సమావేశాలకు ప్రస్తుత ఎమ్మెల్యే హాజరు కాకపోవడం కూడా పార్టీ మార్పుకు బలం చేకూరిందని ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మంత్రాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ పై ఊహాగానాలకు తెరపడుతుందా లేదా అనేది కొద్ది కాలం వేచి చూడాలి.

## నేటి నుంచి పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజా దర్బార్



**పెదకూరపాడు,అక్టోబర్ 6 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు పెదకూరపాడు నియోజవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతి సోమవారం ఒక్కో మండల కేంద్రంలో ప్రజా దర్బార్(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహిస్తారని గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించే స్థలాలు, తేదీల వివరాలను వారు వెల్లడించారు. ఈనెల 7వ తేదీ సోమవారం అమరావతి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు,14వతేది సోమవారం పెదకూరపాడు మండలంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు,ఈనెల 21వ తేదీ నుంచి కోసూరు మండలంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, ఈనెల 28వతేదీ అచ్చంపేట మండలంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు,నవంబర్ 4వ తేదీన బెల్లంకొండ మండలంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజా దర్బార్ జరిగిద్దని వారు ఆ ప్రకటనలో వివరించారు.

## మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరి:మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి, అక్టోబర్ 6. (ఆంధ్రపత్రిక):** మనిషి మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరిగా చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి వాసవి నివాస్ లో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాండ్ అంబాసిడర్ మీటింగ్-8 ధ్యాన మందిరంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం తప్పనిసరిగా ప్రతి మనిషి ఆచరించాలని అన్నారు. మనిషి జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతూ ప్రశాంతత లేని జీవితాన్ని గడుపుతున్నారని దీనికి పరిష్కార మార్గం ధ్యానమే అని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ మంచి శాఖాహార భోజనం తీసుకోవాలని కోరారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అదే విధంగా మానసిక ఒత్తిళ్ల వల్ల సహనం కోల్పోయి ఇతరులపై కోపం ప్రదర్శిస్తూ తమ గుణాన్ని కొల్పోతుంటారు, అలాంటి వారు ధ్యానం తప్పనిసరిగా చేయాలని హితవు పలికారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి నివాస్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందజేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిద్దా నాగేశ్వర్ రావు,కోటసత్యం, హనుమంతరావు, బాలకృష్ణ, ప్రవీణ్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిని పుట్టపర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరిత్ జన్మదిన వేడుకలు



**ఐరాల, అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** ఘనంగా చెరిత్ జన్మదిన వేడుకలు. ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ కుమారుడు చెరిత్ జన్మదిన వేడుకలను చుక్క వారి పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొని చెరిత్ నీ ఆశీర్వదించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు మిత్రులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో షన్విక, నీరజ ,హరినాథ్, మునెమ్మ ,నాగయ్య, శేఖర్ ,బాలకృష్ణ, రామచంద్ర, ధనుష్, చంద్రశేఖర్ ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం....

**.వైఎస్ఆర్ సీపీ యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి.....**

**పలువురికి నివాళులు అర్పించిన ప్రదీప్ రెడ్డి.....**



**కర్నూలు అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక):** పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు షేర్ ఖాన్ బావ షేక్ మహమ్మద్ బాషా (38) మరియు నౌలెకల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త కుమ్మరి వెంకటేష్ చిన్నమ్మ కుమ్మరి గోవిందమ్మ (55) అనారోగ్యంతో గత రాత్రి మరణించారు. ఎమ్మెల్యే శ్రీ.వై.బాలనాగిరెడ్డి గారి ఆదేశాల మేరకు ఆదివారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన నాయకులు శ్రీ.వై.ప్రదీప్ రెడ్డి గారు ఆయా గ్రామాలకు వెళ్లి ఇద్దరి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఓదార్చిన అనంతరం అండగా ఉంటామని ప్రదీప్ రెడ్డి గారు హామీ ఇచ్చారు.

## గరుడోత్సవానికి భారీగా పాదయాత్రగా తరలి వెళ్లిన శ్రీవారి భక్తులు



**సోమల అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** దసరా సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి ముఖ్యంగా ఎంతో ప్రసిద్ధి చెందిన భక్తుల ఆదరణ చూరగోరిన గరుడోత్సవానికి సోమల మండలం నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆదివారం ఉదయం నుండి తిరుమల కు పాదయాత్రగా తరలి వెళుతున్నారు. సోమల ఇరికిపెంట వడ్డిపల్లి గన్నా వారి పల్లి దిడ్డివారిపల్లి కరకమంద ఎస్ నడింపల్లి సూరయ్య గారి పల్లి తదితర గ్రామాల నుండి వేలాదిమంది ఆదివారం ఉదయం 6 గంటల నుండి గరుడోత్సవానికి స్వామివారి దర్శనానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మోత్సవాల సమయంలో పాదయాత్రగా తరలివెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని అనంతరం గరుడోత్సవాన్ని తిలకించి స్వామి వారి ప్రసాదాలు తీసుకొని తమ స్వగ్రామాలకు చేరడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే క్రమంలో ఆదివారం భక్తులు పాదయాత్రగా బ్రహ్మోత్సవాలకు తరలి వెళ్లారు.

## వరద బాధితులను ఆదుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు

### ప్రజలను ఆదుకోవడంలో చంద్రబాబే స్ఫూర్తి

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.**





**శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి,అక్టోబర్,06. (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ఎంతో ఉదారత చూపించారు. వరద బాధితులను ఆదుకోవడానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ ప్రజలు అందించిన నగదు తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా ఇచ్చిన మొత్తం 25లక్షల నగదు తోపాటు రూ.43 లక్షల విలువ చేసే 71 టన్నుల ఆహార ధాన్యాలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం 6 వాహనాలలో నిత్యవసర సరుకులను తరలించారు. విజయవాడకి బయలుదేరే ఈ 6 వాహనాలను ఆదివారం పుట్టపర్తి సత్యమ్మ గుడి వద్ద నుంచి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,టీడీపీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...విజయవాడలో ఎంతో భయంకరమైన వరదలు వచ్చి ప్రజలకు ఆస్తి,ధనం,ఇతర ప్రాణ నష్టం జరిగిందన్నారు. దీంతో చాలామంది ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరిలో ఒక నమ్మకం ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ పది రోజులపాటు వరద ప్రాంతాల్లో ప్రజల మధ్య తిరుగుతూ వారిని కంటికి రెప్పలా ఒక తండ్రిలా ప్రజలను కాపాడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పిలుపుతో రాష్ట్రంలోని వేలాదిమంది మానవతావాదులు వరద బాధితుల సహాయార్థం తమవంతుగా చేర్చిన అందించి ప్రభుత్వానికి అండగా నిలిచారని వారందరికీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేరు పేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజలకు అహర్నిశలు అండగా నిలిచిన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర మంత్రివర్గ సహచర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. వరద బాధితుల సహాయార్థం పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.43 లక్షల విలువ చేసే సుమారు 71 టన్నుల ఆహార ధాన్యాల బస్తాలను 6 వాహనాల్లో అలాగే పుట్టపర్తి ఎమ్మెల్యే తోపాటు ప్రజలు ఇచ్చిన నగదు విరాళాలు రూ.25 లక్షలు మొత్తం కలిపి రూ.67 లక్షల 67 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు,అధికారులకు పేరు పేరునా మాజీమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు, రత్నప్పచౌదరి, శ్రీరామ్ రెడ్డి,సామకోటి ఆదినారాయణ,బేకరీ నాయుడు, గంగిరెడ్డి, శ్రీరాములు, బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్,లాయర్ హరికృష్ణ, జనసేన, బిజెపి,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈడిగ నరసింహులు నివాళులు అర్పించిన అడివప్ప గౌడ్

**మృతి దేహానికి పూలమాల వేసిన అడివప్ప గౌడ్.....**

**కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన అడివప్ప గౌడ్.....**



కర్నూలు అక్టోబర్ 6(ఆంధ్రపత్రిక): కౌతాళం మండల పరిధిలోని హాల్వి గ్రామంలో ఈడిగ నరసింహులు (60) సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని టిడిపి రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ ఈడిగ నరసింహులు మృతి తీరని లోటు అని అన్నారు. మృతి దేహానికి పూలమాల వేసి అడివప్ప గౌడ్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి అడివప్ప గౌడ్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది బసవరాజు గౌడ్ మేటి బసవరాజు గౌడ్ మూకన్న మారేశా తదితరులు వెళ్లారు.

## మహాభారత యజ్ఞం తిలకించిన టిడిపి పుంగనూరు:ఇన్చార్జి చల్లా బాబు



**సోమల అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞాన్ని పుంగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో తిలకించి హరికథ కళాకారులకు వీధి నాటక కళాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో మహాభారత యజ్ఞం నిర్వహించడం ఎంతో భక్తిశ్రద్ధలతో కూడుకున్న పని అని అలాంటి మహాభారత యజ్ఞాన్ని నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని చరిత్ర, పురాణాలు నేటి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా కళాకారులను కూడా ఆర్థికంగా ఆదుకున్నట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో హరికథ భాగవతారని గీత శ్రీ, తబలిస్టు డమరేశ్వర్, హార్మోనిస్ట్ సురేష్ బాబు, సోమల టిడిపి నాయకులు పాల మల్లికార్జున, మహాభారత యజ్ఞ నిర్వాహకులు శ్రీనివాసులు కళాకారులు పాల్గొన్నారు.

## శాకంబరి అలంకరణలో మారెమ్మ తల్లి



**సోమల అక్టోబర్ 6 (ఆంధ్రపత్రిక)** దసరా మహోత్సవాల సందర్భంగా మండలంలోని ఆవుల పల్లె పంచాయతీ పత్రపల్లి గ్రామంలోని మారెమ్మ అమ్మవారికి భక్తులు కూరగాయల అలంకరణ చేసి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. దసరా ప్రారంభం నుండి వివిధ అలంకరణలతో అమ్మవారి దర్శనం చేసుకుంటున్న భక్తులు ఆదివారం కూరగాయల అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని అర్చకులు ఇచ్చిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా అనుగ్రహించిన దుర్గమ్మ



**వి.కోట అక్టోబర్ 06(ఆంధ్ర పత్రిక):** దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా నాల్గవరోజు అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తాదులను అనుగ్రహించింది. ఉదయం యథాప్రకారం అభిషేకాలతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు, సాయంత్రం అమ్మవారి ఊంజల్ సేవతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉభయదారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బి ఆర్ డీ ఆసుపత్రిచే ఉచిత హెల్త్ క్యాంపు



వి.కోట అక్టోబర్ 06(ఆంధ్ర పత్రిక): చిత్తూరు జిల్లా వికోట మండలం చింతమాకులపల్లిలో కుప్పం బి.ఆర్.డి ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డా.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటుచేశారు. చింతమాకులపల్లి ఎంపీపీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరంనకు విశేష స్పందన వచ్చిందని తెలిపారు. ఈ శిబిరానికి 400 మందికి పైగా వచ్చారని, వైద్యులు ఉచితంగా బిపి, చెక్కెర వ్యాధి పరీక్షలు చేసి, మందులు పంపిణి చేశామని తెలిపారు. 70 మందికి పైగా రోగులకు మెరుగైన వైద్యసేవల కోసం ఆసుపత్రి రెఫెర్ చేశామని తెలిపారు. ఈ శిబిరంలో బి.ఆర్.డి ఆసుపత్రి చైర్మన్ డా. సురేష్ బాబు, సీనియర్ గైనకాలజిస్ట్ డా. హరిత మండవ ,డా. దేవేంద్ర, వికోట తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ రంగనాథ్, క్లస్టర్ ఇంచార్జి రాంబాబు, చింతమకులపల్లి మాజీ సర్పంచ్ సతీష్ బాబు, బంగారుబాబు, ఓబుళరెడ్డి, చింతామకులపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ముత్యపుపందిరి వాహనంపై బకాసురవధ అలంకారములో శ్రీ మలయప్ప










**తిరుమల, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ;** బ్రహ్మోత్సవాలలో మూడవరోజు రాత్రి పూలతో చేసిన కోవెలలా ఉండే ముత్యపు పందిరి వాహనంపై శ్రీనివాసుడు ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో తిరుమలలోని నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. విలువైనవి. చల్లదనాన్ని ప్రసాదిస్తాయి తెల్లని కాంతులీను తుంటాయి. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను ప్రశంసిస్తుంది. సముద్రం మనకు ప్రసాదించిన మేలి వస్తువులలో ముత్యం ఒకటి. స్వాతి కార్తె లో వాన చినుకు సాగరంలోని ముత్యపు చిప్పలో పడి మనోజ్ఞమైన ముత్య ం గా రూపొందుతుంది. ఈ ముత్యాల మాలను ఆభరణాలుగా ధరిస్తారు. ప్రశస్తమైన ముత్యాలను పందిరిగా రూపొందించి తయారు చేయబడిన వాహనంలో శ్రీనివాసుడు మురువుగొల్పుతూ, ముచ్చటగా తిరువీధులలో ఊరేగారు. ఈ వాహన శ్రేనిలో బ్రహ్మరథం ముందు వైపు సాగగా, గజాలు,, వృషభలు, అశ్వాలు, వందిమాగదులు, వివిధ దేవతామూర్తుల రూపాలతో కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో వెంటరాగా శ్రీ మల్లప్ప స్వామి వారు ముత్యాపు పందిరి వాహనంలో వేద పండితుల వేదనాదం,వేద ఘోష మధ్య తిరుమల వీధులలో వైభవ ం గా ఊరేగారు. ఈ కార్యక్రమంలో టిటిడి కార్య నిర్వహణ అధికారి శ్యామల రావు దంపతులు, తిరుమల అదనపు కార్య నిర్వహణాధికారి వెంకయ్య చౌదరి, ఆలయ ఉపకార్య నిర్వహణాధికారి లోకనాథం, నిఘా భద్రత అధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతం ఆంధ్రపత్రిక

**(1908లో వారపత్రిక 1914నుండి దినపత్రిక)**

**కాకినాడ, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ;** "బ్రహ్మోత్సవాల సంచిక".. నాడు నేడు తిరుమల .. ఆది వరాహ క్షేత్రం.. స్వామి పుష్కరిణి.. ఆనంద నిలయం .. నిత్య సేవలు.. హుండీ.. నాద నీరాజనం.. శ్రీమహాలక్ష్మి వక్ష స్థల లక్ష్మి చందన లక్ష్మి.. శిలా తోరణం.. తోమాల సేవ .. శయన మండపం.. అభరణాల అలివేలు మంగప తి.. నీలాద్రి.. నిరంతరాన్నాదానం.. రాజా తోడరమ ల్లు.. నిత్య పూలమాలలు.. వకుళా మాత వింతైన అ ద్భుతాలు .. 365 రోజుల్లో 450పై ఉత్సవాలు.. సప్తగి రులు.. ధ్వజస్థంభం.. విశేషాలతో శ్రీవారి భక్తులకు కనువిందు చేశారు.

**– దూసర్లపూడి రమణరాజు**

తిరుమల తిరుపతి పాదయాత్రికుల గురుస్వామి, వ్యవస్థాపక ఉపాసకులు స్వయంభు శ్రీభోగి గణపతిపీఠం కాకినాడ

# వైభవంగా స్నపన తిరుమంజనం



## కివి, పైనాపిల్, ముత్యాలు తులసి, తామరలతో వేడుకగా స్నపన తిరుమంజనం

**తిరుమల, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) ;** కివి, పైనాపిల్, ముత్యాలు, తులసి, తామర పూలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది.

శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు అర్చకస్వాములు వేద మంత్రోచ్ఛారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలు, తామరలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు.

అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యంగార్, శ్రీశ్రీశ్రీ చిన్న జీయ్యంగార్లు పఠించారు. ఈ వేడుకలో తెల్ల ముత్యాలు, గోల్డ్ గ్రేప్స్, వట్టివేరు, కివి, పైనాపిల్, తులసి, తామర, పసుపు కొమ్ములు మాలలు, రోజ్ పెటల్స్, మల్టీకలర్ రోజ్ పెటల్స్ మాలలు, కిరీటాలు, తులసి దండలు స్వామి అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.











## దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గా ఆలయంలో కోలాహాలంగా భక్తులు

ఆంధ్రపత్రిక ఫోటోలు
సి. హెచ్. విజయభాస్కర్













# జగజ్జనని పాదాల చెంత కళావైభవం

- మనోరంజకంగా సాగుతున్న
- సాంస్కృతిక ప్రదర్శనలు
- వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**విజయవాడ, అక్టోబరు 6 (ఆంధ్రపత్రిక) :** జగన్మాతను శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో దర్శించుకునేందు కు వస్తున్న భక్తులను ఆధ్యాత్మిక తరంగాలలో విహరింపజేసే కళా ప్రదర్శనలు రంజింప చేస్తున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని కనులారా చూడాలని వస్తున్న భక్తులు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళా ప్రదర్శనలు తిలకించి భక్తులు మైమరచిపోతున్నారు. ప్రతిరోజు కళావేదికపై నిత్య నూతనమైన స్వర, నృత్య ప్రదర్శనలు ఆహ్లాదకరంగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో నాల్గో రోజు అయిన ఆదివారం జగన్మాత లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు కొండపైన దర్శనమిచ్చారు. దర్శన భాగ్యం పొందిన భక్తులకు మరింత భక్తి తరంగాలలో తేలియాడేలా కొండ కింద అపురూప కార్యక్రమాలు జరుగుతున్నాయి. సువర్ణ కుమారి, పల్లవిల భజన సంకీర్తన, లేఖ శ్రీ,దత్తు చరణ్ ల భక్తి రంజని, లలితా నాగమణి సంగీత విభావరి, ఉదయ శ్రీ గీతా బృందం భజన సంకీర్తన, ఆదిలక్ష్మి శ్రీలక్ష్మి సాయి గుణ శ్రీ తన్మయ తరుణి మానస తేజల నృత్య ప్రదర్శన ఔరా అనిపించింది. శారద చెప్పిన హరికథ భక్తులను పరవశింప చేసింది.

ఆదివారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై స్వామి అమ్మ వార్ల నగరోత్సవం వైభవోపేతంగా జరిగింది. మేళతాళాలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటం నడుమ నగరోత్సవం సాగింది. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనుల జయ జయ ధ్వానాల మధ్య నగర ఉత్సవం కనుల పండువ...

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com